Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, SATURDAY, 26-9-42 * No. 165

315461

గవర్నరుజనరలు-కార్యవర్గసభ్యులసంబంధము

రష్యా అసంతృప్తి

వెండల్‌విల్కీ సుస్పష్టమగు ప్రకటన

రెండవరంగము ప్రారంభించిన గాని రష్యా తృప్తిచెందదు

లండన్, సెప్టెంబరు 25:—

రష్యాలో సంచారముచేసి తాము తెలిసికొన్న విషయములను అమెరికా సంయుక్తరాష్ట్ర అధ్యక్షుని ప్రతినిధులను విల్కీగారు సెప్టెంబరు 20వ తేదీ మాస్కోలో ఇట్లు వెల్లడించియుండిరి:—

"రెండుసంగతులను నేను కనుగొంటిని. రష్యనులు విజయము చేకూరువరకు జర్మనులతో పోరుటకే నిశ్చయించుకొని యున్నారు. కాని జర్మనుల కపారబలముగలవని వారు తెరిగి యున్నారు.

రెండో రంగం

రష్యాలో ఆయుధఫ్యాక్టరీలను పంటపొలములను ఆదేశపు ప్రభుత్వీయులు నన్ను విశదముగా చూపనిచ్చిరి. ఆయుధఫ్యాక్టరీలలో పనిచేయు రష్యనులను, బయటనున్న రష్యనులను, రష్యను భాష తెలిసిన ప్రహచరుని ద్వారా పలుకరించితిని. బ్రిటను అమెరికాలు యూరోపు పడమటి భాగముపై దండెత్తి జర్మనీకి రెండవ రంగము కల్పించవలెనను విషయమున వారు గట్టి పట్టుదలతో నున్నారు. బ్రిటను అమెరికాలు సప్లయిలు పంపుచున్నందుకు వారు కృతజ్ఞత తెలిపిరి గాని తమ దేశముపై యుద్ధపు వత్తిడిని తగ్గించుటకు అది చాలదని వారు నిర్మొగమాటముగా చెప్పిరి. రెండవరంగమును గూర్చి వారు రోజుకు సుమారు 50 సార్లు నన్నడుగుచుండిరి. జర్మనీని ఓడించుట రష్యా కెంత అవసరమో, బ్రిటను, అమెరికాలకు గూడ అంత అవసరమైనపుడు, జర్మనీ నెదిరించుటలో రష్యా మాత్రము పాల్గొనుచున్నదనియు, బ్రిటను అమెరికా లందుకు తమ యావత్తు శక్తిని వినియోగించుట లేదనియు వారి అభిప్రాయము.

విల్కీగారి సిఫార్సు

స్టాలిన్గ్రాడురంగం, ఒక్క రష్యాకు సంబంధించిన యుద్ధరంగముగా భావించుట తప్పు, అని నేను నిర్ణయమునకు వచ్చితిని అది బ్రిటిషువారికిని అమెరికనులకు కూడ సంబంధించిన యుద్ధరంగం. ఫలానా రంగంతో తనకు ప్రసక్తిలేదని ఏ మిత్రమండలి దేశమును ఊరకొనరాదు. ఇతరమిత్రమండలి దేశముల తో డ్వాటులేకుండా మిత్రమండలిలో ఏ ఒక్క దేశమును తన్నుతాను కాపాడుకొనజాలదు."

అమెరికనుల అభిప్రాయం

వాషింగటన్, సెప్టెంబరు 25:—

స్టాలిన్గ్రాడునగర దుస్థితి హెచ్చుచున్నకొలదిని రెండవరంగముయొక్క ఆవశ్యకతను అమెరికను ప్రజలు వక్కాణించుచున్నారు. 1942 లో రెండవరంగం ప్రారంభించుటకు బ్రిటను వాగ్దానము చేయలేదనియు, 1942 లోనే అందుకు సుముఖమగు అవకాశమే కల్పించో, అట్లు చేయుటకు సెనుదీయకుండుటకు మాత్రమే మాట యిచ్చెననియు, యూరోపుపై దండెత్తుట సామాన్యకార్యము కాదనియు, ఫ్రాన్సులో డీప్పే అనుచోటదాడి సలిపి వచ్చుటకే కొన్ని నెలలపాటు ఏర్పాట్లు చేయవలసివచ్చెననియు అమెరికను ప్రముఖులు తెలుపుచున్నారు.

మాస్కో, సెప్టెంబరు 25:—

మాస్కోరంగంలో రెడ్డెపు యుద్ధస్థలమును విల్కీగారు సందర్శించి రష్యను సైనికులతో మాటలాడి బక్కచిక్కి చలికి వణకుచు దీనావస్థలోనున్న జర్మను సైనికులను తిలకించిరి.

శాసనసభ సమావేశాలు

బూటక ప్రదర్శనాలైనవి

మిత్రులసానుభూతినికూడ ప్రభుత్వం కోల్పోవుచున్నది

స్టేటుకౌన్సిలుసభలో ముస్లింలీగుసభ్యుని అసంతృప్తిప్రకటన

యుద్ధవ్యయ నిర్ణయముగూర్చి స్టేటుకౌన్సిలు సభలో చర్చవివరములు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:—

బ్రిటిషు ప్రభుత్వం, భారత ప్రభుత్వాల మధ్య యుద్ధవ్యయ విభజనకుగాను, కేంద్ర శాసనసభలోని వివిధ పక్షముల ప్రతినిధులతో ఆలోచించి నూతనవిధానాన్నొకదాన్ని ఏర్పాటు చేయవలసిందంటూ శ్రీ హుసేన్ ఇమాంగారు రూపొందించిన తీర్మానం నేడు స్టేటు కౌన్సిలు సభలో వీగిపోయింది. అనుకూలురు 11 మంది ప్రతికూలురు 22 రు.

ప్రభుత్వ బిల్లులు

సభలో ఆమోదింపబడిన ఐదు అధికార బిల్లులలో సివిల్ ప్రాసీజరుకోడు సవరణ బిల్లులు రెండూ, రబ్బరు కంట్రోలు చట్టపు సవరణబిల్లు వొకటీ, ఇండియన్ కంపెనీల చట్టం సవరణబిల్లు వొకటిన్నీ కలవు.

శ్రీ. హుసేన్ ఇమాంగారు

యుద్ధవ్యయాన్ని గురించిన ప్రతిపాదనపైని హుసేన్ ఇమాంగారు ఈ విధంగా మాట్లాడారు:—"బ్రిటిషుసేనలనుఈజిప్టులో వుంచినప్పటికీ వాటి వ్యయాన్ని ఈజిప్టు ఏమాత్రము భరించడంలేదు. బ్రిటిషు సేనల వల్ల ఈజిప్టుకు ఎంతవరకు ప్రయోజనమో, ఆ ప్రయోజనాన్ని బట్టే ఈజిప్టు డబ్బు చెల్లిస్తున్నది. అంతే కాకుండా, యుద్ధవ్యయాన్ని భరించటానికి ఈజిప్టుయొక్క శక్తి ఏమాత్రమో దానిని కూడా యోచించే, ఈజిప్టు చెల్లించవలసిన యుద్ధ వ్యయాన్ని నిర్ణయిస్తున్నారు.

ఇండియాలో వుండే అమెరికన్ సైన్యం యొక్క ఖర్చులు యావత్తూ అమెరికావారే భరిస్తున్నారు. అలాంటప్పుడు బ్రిటిషు సైన్యాల ఖర్చులు మాత్రం భారతీయులకు అంటగట్టటం ఎందుకూ? జాతీయ ప్రభుత్వమే గనుక భారతీయసైన్యాన్ని నిర్మాణం చేసినట్లయితే ప్రస్తుతం అయ్యే ఖర్చులాగానికి మించేదికాదు.

ఇండియాకు ప్రస్తుతయుద్ధానికి ఏవిధమైన సంబంధం లేదు కాబట్టి, ఇండియా యుద్ధ వ్యయాన్ని భరించ నక్కరలేదనే కాంగ్రెసువాదంతో నేనేకీభవించను. ఐతే, యుద్ధవ్యయం ఇండియా ఎంతవరకు భరించాలనే విషయంలోమాత్రం ఇండియా చాలా శ్రద్ధవహించివున్నది. జపానుపైనా, జర్మనీపైనా యుద్ధంచేయటానికి ప్రస్తుతం ఇండియాయే కేంద్రస్థానంగా ఏర్పడి వున్నది. కాబట్టి ఇండియాయొక్క అక్కరలనుబట్టి ఇండియా యుద్ధ వ్యయాన్ని నిర్ణయించవలసిన అవసరం ఏర్పడుతున్నది. కొత్తపరిస్థితులవల్ల కొత్తపద్ధతులు అమలుజరుపవలసిన అవసరం ఏర్పడ్డది. కడపటి నిర్ణయాలు కావించబడే ముందుగా శాసనసభతో సంప్రదించవలసినదిగా తీర్మానం కోరుకున్నది."

సర్ పాత్రోగారు

సర్ ఏ. పి. పాత్రోగారు తీర్మానాన్ని ఆక్షేపిస్తూ ప్రస్తుతం అమలులోవుండే ఒడంబడికను మార్పుచేయటానికి ఇది సమయం కాదన్నారు. సంప్రదింపుల విషయమా ఆర్థిక స్థాయిసంఘం వుంటేనేవుందిగదా, అవసరం వచ్చినప్పుడు వారితో సంప్రదించవచ్చునన్నారు.

సప్రూగారు

సప్రూగారు ప్రతిపాదనను బలపరుస్తూ న్యాయంగానూ, సహేతుకంగానూ భరించవలసిన యుద్ధపు ఖర్చులను ఇండియా భరించటానికి సిద్ధంగానే వుందనీ, కాని న్యాయమైన, సహేతుకమైన ఖర్చు ఎంతో దానిని నిర్ణయించవలసిన బాధ్యత సభవారిపైన వున్నదనీ, ప్రభుత్వంవారు ఖాయమైన నిర్ణయానికి రాకముందు శాసనసభాప్రతినిధులతో ఆలోచిస్తామని ఆర్థిక సభ్యుడు వాగ్దానం చేయాలనీ కోరారు.

సప్రూగారిం కా యిలా అన్నారు:—"కార్యనిర్వాహక సభలోని భారతీయ సభ్యులు ఏమి ఘనకార్యాలు చేశారో, ఏమి చేయలేకపోయినారో మూణ్ణాళ్ల బట్టీ చెవులారావింటూనేవున్నాం. ప్రస్తుతం చర్చింపబడుతూవుండే ఆర్థిక సమస్యలు వారి అధికారానికి మించిన విషయాలు కావని విశ్వసిస్తూ, భారతదేశం యొక్క క్షేమాన్ని మనస్సులోవుంచుకుని వీరలు ఈ విషయంలో తగినపరిష్కారాన్ని సాధిస్తారనీ, శాసనసభ్యులను యోచించవలసిందిగా మా కోరికను బలపరుస్తారనీ నమ్ముతున్నాను."

పండిత కుంజ్రుగారు

పండిత హృదయనాథ కుంజ్రుగారు ప్రతిపాదనను బలపరుస్తూ, గత సంగ్రామంలో ఈ విషయమై ఒక విధానమంటూ అవలంబింపబడనందున భారత దేశానికి విపరీతనష్టం వాటిల్లిందనీ, ఆర్థిక స్థాయిసంఘం వుండినప్పటికీ ఆ సంఘంలో స్టేటుకౌన్సిలుకు ప్రాతినిధ్యం లేదనీ, 1940-41 లో యుద్ధపు బడ్జెటు 6½ కోట్ల రూపాయలల్లా ఈ సంవత్సరము రు 81 కోట్లకు హెచ్చిపోయిందనీ, ఇండియా వంటి ఇతర దేశాలలో ఈ యుద్ధ వ్యయము ఏ విధముగా నిర్ణయింపబడుతున్నదో ఆర్థిక సభ్యుడు సభ వారికి తెలియ చెప్పదగుననీ, యుద్ధవ్యయ విభజన గూర్చి నిర్ణయానికి వచ్చేముందు ప్రభుత్వమువారు సభవారిని ఆలోచించ వలసిందనీ నుడివిరి.

ఆర్థికసభ్యుని జబాబు

చర్చకు ఆర్థికసభ్యుడు సర్ రెయిసు మెనుగారు ప్రత్యుత్తరమిస్తు ఇట్లుచెప్పిరి:—

దేశంయొక్క ఆర్థిక స్థితినిగురించిగానీ, ఆర్థికశక్తినిగురించిగానీ సరిగా తెలుసుకోవలెనంటే ఆయవ్యయ పట్టికను ప్రవేశపెట్టే సమయంలోనే అట్టిది సాధ్యపడుతుందిగాని అన్యథాకష్టమని ఆర్థికసభ్యుడు సర్ జెరిమా రెయిస్‌మన్‌గారంటూ చర్చకు తమ సమాధానం ప్రారంభించారు. రెండవ చిక్కమంటే దేశరక్షణ ఆర్థికవిషయాలను గురించి భారతప్రభుత్వానికీ బ్రిటిషుప్రభుత్వానికీ మధ్యనుండే వ్యవహారాలు యావత్తూ ప్రస్తుతం భారతప్రభుత్వం వారి చేత ఆలోచింపబడుతూ వున్నాయి. అందుచేత సభవారికి వుపయోగించే అభిప్రాయం చేరినిగాని ప్రకటించటానికి ప్రస్తుతం తమకు సాధ్యంకాదన్నారు.

అడిగినప్పుడుమాత్రమే సలహానివ్వవీలగుచో కౌన్సిలువల్ల ప్రయోజనములేదు

భారత కార్యవర్గసభ్యుల కర్తవ్యము

సర్ చిమన్‌లాల్ సెటల్‌వాడుగారి ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 25:—

సర్ చిమన్‌లాల్ సెటల్‌వాడుగారు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు.—

గవర్నరుజనరలు కార్యవర్గమును విస్తరింపజేయుటలో నూత్నముగ నియమింపబడినసభ్యులు కొందరు గావించిన ప్రకటనలు చదువునప్పుడు విషాదము కలుగుచున్నది. కేంద్రమున తాత్కాలిక ప్రభుత్వ మేర్పడుటకుగాను ప్రభుత్వమువారు రాయబారములు ప్రారంభింప నుద్దేశించుచున్నారా యని యడుగగా ఈ విషయము కేవలము గవర్నరు జనరలుకును, బ్రిటిషుప్రభుత్వమునకును సంబంధించిన విషయమని సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారు చెప్పినట్లు పత్రికలలో ప్రచురింపబడినది. ఇందువిషయమై కార్యవర్గమువారు గవర్నరు జెనరలుకు సలహా నిచ్చిరా? లేక సలహా నిత్తురా యని యడుగగా గవర్నరు-జనరలు తమ సలహా కోరినప్పుడు మాత్రమే కౌన్సిలు సలహా నిచ్చునని ఆయనచెప్పెను. ఈ విషయమును కార్యవర్గములో చర్చకు దెచ్చుటకు కార్యవర్గసభ్యుల కధికారము కలదా యని మరల ప్రశ్నింపగా గవర్నరు జనరలు కోరినప్పుడే కార్యవర్గ మా వారు సలహానిత్తు రని ఆయన చెప్పెను.

విస్తరణ ఉద్దేశ్యమే నిష్ఫలమగును

గవర్నరు జనరలుకును, కార్యవర్గమునకును కల సంబంధముల విషయమై పైన గావింపబడిన వర్ణనమే నిజమగుచో, తమ సలహా కోరినప్పుడే కార్యవర్గమువారు సలహా నొసంగవీలునను విషయమే నిజమగుచో, కార్యవర్గవిస్తరణమువల్ల ప్రయోజనము లేకపోగా, సదరు కౌన్సిలును ఏఉద్దేశ్యముతో విస్తరించిరో ఆ ఉద్దేశ్యమునకే భంగము కలుగును. కార్యవర్గసభ్యులు దేశమునందలి వివిధపార్టీల ప్రతినిధులు కాకపోయినను, స్వతంత్రులు సమర్థులునగు భారతీయులైయున్నారు. ఇట్టివారున్నను సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారు చెప్పినమాట నిజమగుచో కౌన్సిలువల్ల నెట్టి ప్రయోజనము నుండదు. కార్యవర్గములో సభ్యత్వముల నంగీకరించు భారతీయులు ధైర్యము చేసి ప్రస్తుత రాజ్యాంగ ప్రతిష్టంభనమువంటి ముఖ్యవిషయములలో గవర్నరు-జనరలుకు సలహా నిత్తురనియు, గవర్నరు జనరలు తమ సలహా కోరువరకు వేచియుండరనియు దేశప్రజలు తలచియుండిరనుట కెట్టి సందేహము లేదు. సలహానిచ్చు హక్కు విషయమై సర్ మహమ్మద్ ఉస్మాన్ పెట్టిన నియమమును సర్ సుల్తాన్ అహమ్మద్, సర్ సలోమీరామోడీ, డా॥ అంబేద్కారు, ఆణీవంటివా రంగీకరించుచున్నారా?

ఎవరు చెప్పినది నిజము?

ఇది యిట్లుండ, ఒక్కసారిగూడ తమ సలహాను గవర్నరుజనరలు నిరాకరించియుండలేదనియు, క్యాబినెటుపద్ధతిలో పని చేయుటకు తమకే అవకాశ మొసంగిరనియు శాసనము ద్వారా వీలుకాని పని ఆచారముల ద్వారానూ, సంప్రదాయముల ద్వారానూ వీలయ్యెననియు స్టేటు కౌన్సిలులో సర్ జ్వాలాప్రసాద్ శ్రీ వత్సవాగారు చెప్పియుండిరి. వీరిలో నెవరు చెప్పినది నిజము? ఉస్మానుగారు చెప్పినదా, జ్వాలాప్రసాదుగారు చెప్పినదా? జాతీయ ప్రభుత్వమునకు చాల సన్నిహితముగా నుండవలెనను ఉద్దేశ్యముతోను, ఇండియాప్రభుత్వమునకు ప్రజాప్రతినిధి స్వరూప మొసంగవలెనను ఉద్దేశ్యముతోను రాజప్రతినిధి కార్యవర్గమును విస్తరించి యుండినచో, సదరు కార్యవర్గములో చేరిన మహాశయులు తమ ఉద్యోగధర్మములను నిర్వర్తించుటయందు ఈఉద్దేశ్యములను నెరవేర్చగలిగిరా? నెరవేర్చగలిగినచో యెంతవరకు నెరవేర్చగలిగిరి? ఇండియా ప్రభుత్వమునకు ప్రజాప్రతినిధి ప్రభుత్వస్వరూపము కలుగచేయుటకు వారెంతవరకు సహాయభూతులు కాగలిగిరి? ఈ విషయములను తెలిసికొనుటకు ప్రజలకు హక్కుకలదు. ఈపనినివారు నిర్వర్తింపకపోయినచో కార్యవర్గ విస్తరణమునకు అర్థమేమియు నుండదు.

గ్యాంగి పనివారిమీద విమానం పతనం

కరాచి ప్రమాదంలో నలుగురు చనిపోయారు

కరాచి, సెప్టెంబరు 25:—

ఈక్రింది విధముగా నొక ప్రకటన చేయబడెను:—

ఈవాళ ఉదయం 10-30 గంటలపుడు డ్రిగ్‌రోడు విమానాశ్రయమందు విషాదమగు ప్రమాదం జరిగెను. ఒక విమానం అక్కడపైకి ఎగర ప్రయత్నించినపుడు ఆకస్మికముగా క్రింద పనిచేయుచుండిన గ్యాంగిపని వారిమీద కూలి నిప్పంటుకొనెను. ముగ్గురు కూలీలు చనిపోయిరి. ముగ్గురికి ఎక్కువ గాయాలు తగిలెను. మరి కొంతమందికి కొద్దిగాయాలు కలిగెను. గాయపడ్డవారికి ఆసుపత్రిలో చికిత్స జరగబడెను. విమానముయొక్క ఇంజను చెడిపోవుటే యీ ప్రమాదమునకు కారణముగా ఊహింపబడుచున్నది.

ఇప్పటికి నాలుగుశవాలు ఆసుపత్రికి తేబడెను. ఈ ప్రమాదానికి గురియైన వారి పట్లసానుభూతిని దెలుపుతూ కరాచి కార్పొరేషను సభ వాయిదా వేయబడెను.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:—

భారత శాసనసభ్యత్వమునకు శ్రీ కె. సంతానంగారు రాజీనామా నొసంగిరి. ఈయన తంజావూరు-తిరుచునాపల్లి నియోజకవర్గ ప్రతినిధి. నవంబరు 18 తేదీలోగా శ్రీ సంతానంగారిస్థానే మరియొకరి నెన్నుకొనవలెనని సదరు నియోజకవర్గము నందలి వోటర్లు కోరబడిరి. (అ. ప్రె.)

మరతుపాకీలు

గుంపును చెదరగొట్టి 5 పర్యాయము లుపయోగింపబడెను

స్టేటుకౌన్సిలుసభలో ప్రశ్నలకు ప్రభుత్వసభ్యుని జవాబు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:—

స్టేటు కౌన్సిలులో నేడు పండిత కుంజ్రూగారు యెక్కడైనా విమానాల నుంచి మతతుపాకులతో జనముగుంపుల మీద కాల్చిరా, అయితే యెక్కడ అని ప్రశ్నించగా సర్ ఆలన్ హాట్సేగారు లిఖిత పూర్వకంగా జబాబు చెప్పుచూ ఆయిదుచోట్ల కాల్చినట్లు చెప్పిరి. (1) పాట్నా జిల్లాలో బీహారు:షరీఫుకు 12 మైళ్ల దూరంలోఉన్న గిరకువద్ద రైల్వేమీద (2) కుర్సీలాకు దక్షిణంగా సుమారు 15 మైళ్ల దూరంలోఉన్న భగల్పూరు జిల్లాలోని భగల్పూరు, సాహెబుగంజి రైల్వేలైనుమీద (3) నాడియాజిల్లాలో కృష్ణగరుకు దక్షిణంగా 16 మైళ్లలోఉన్న రాణాఘాటువద్ద (4) మాంఘీరుజిల్లాలో హాజీపూరునుంచి కాటిహారుకుపోయే లైనుమీద పసాహా, మహేశఖంటుమధ్య రైలు ఆగేచోట (5) టాల్చరు సంస్థానంలో టాల్చరు పట్నానికి దక్షిణంగా రెండు మూడు మైళ్లదూరంలో.

రాజకీయఖైదీలకు సౌకర్యములు

పండిత కుంజ్రూగారడిగిన ప్రశ్నలకు సర్ మహమ్మదు ఉస్మాన్‌గారు సమాధానం చెపుతూ యింతవరకు ఢిల్లీలో శాసనోల్లంఘనం చేసినందుకు 453 మందిని అరెస్టు చేసినట్లున్ను, రాష్ట్రాలలో ఒక్కొక్కచోట యెంతెంతమందిని అరెస్టుచేసిందీ పూర్తిసమాచారము ప్రభుత్వమునకు రాలేదనియు చెప్పిరి.

ప్ర: ఈ రాజకీయ ఖైదీలతో యెవరైనా వచ్చి మాట్లాడే విషయంలోను, వారు ఉత్తరాలు వ్రాయటంవారికి ఉత్తరాలు రావటం విషయంలోను యేమైనా సౌకర్యాలుచేసిరా?

ఉ: ఈ విషయాలన్నీ రాష్ట్రీయ ప్రభుత్వాలకు సంబంధించినవి. పౌరుకమిమనర్ల రాష్ట్రాల విషయంలో మాత్రం భారత ప్రభుత్వంవారు సాధ్యమైనంతవరకు యీ ఉద్యమంలో శిక్షింపబడిన వారికి సెక్యూరిటీ ఖైదీలతో కలవకుండా వేరే ఉంచవలెననిన్ని, వారితో నెవరున్నూ మాట్లాడరాదనిన్ని ఉత్తరువులు జేసిరి. ఇట్లా చేయటానికి కారణంతమ ఉద్యమాన్ని ప్రచారంచేయటానికి యేవిధమైన అవకాశంలేకుండా ఉండాలనే ఖైదీవారితో మాట్లాడితే అటువంటి అవకాశం కలుగుతుంది. అయితే వారు తమ కుటుంబాలకు స్వవిషయములను గురించి ఉత్తరాలు వ్రాసుకోవచ్చు.

"ఆల్‌బియన్"
పేటెంటు గ్రైండింగు మిల్లు



తక్కువ పవరుతో నడువగలది.

ఇండియాలో అనేక చోట్లలో ఆల్‌బియన్ మిల్లులనే కొంటారు.

బియ్యము, రాగి, టీ, కాఫీ మొదలగు వాటిని పిండి చేయుటకు "ఆల్‌బియన్" మిల్లులే శ్రేష్టమైనవి.

రెడి స్టాక్
వివరములకు, ధరలకు:
మార్షల్ సన్స్ అండ్ కంపెనీ,
(ఇండియా) లిమిటెడ్.
మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ యింజనీయరులు.
మార్షల్ బిల్డింగు :: మదరాసు.

రామ్సే స్కాటు మరణము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:—

భారత శాసనసభలో ఐరోపీయుల ప్రతినిధియగు జె. రామ్సే స్కాటుగారు నేటి ఉదయము ఇర్విన్ ఆసుపత్రిలో మరణించిరి. వీరు చాలా కాలము నుండి యుభారతశాసనసభ్యుడుగా నుండి అన్ని పార్టీలవారికి యిష్టుడుగా నుండెను. (అ. ప్రె.)

నోటీసులు

మద్రాసు కేంద్ర సహకార భూమి తనఖా బ్యాంకు లిమిటెడ్.

విశాఖపట్టణ సహకార భూమి తనఖా బ్యాంకు లిమిటెడ్, పేర ఈ బ్యాంకునకే యివ్వబడిన నెం 1237, 1803 నెం గల షేరు సర్టిఫికెట్లు పోయినట్లు తెలియవచ్చినది. సదరు బ్యాంకువారు డూప్లికేటు సర్టిఫికేట్లు యివ్వగోరియున్నారు. ఈ నోటీసు ప్రచురింపబడిన 15 దినములలోగా ఎటువంటి ఆక్షేపణలైనను ఈ బ్యాంకులో దాఖలు కానియెడల సదరు పోయిన సర్టిఫికెట్లకు డూప్లికేట్లు యివ్వబడును.

లక్ష్మీ, మైలాపూరు, మద్రాసు, 23-9-42 | నే. శ్రీ. కోనేటిరావు, కార్యదర్శి.

మార్కాపురం డి॥ ము॥ కోర్టులో
O. S. 242/40 I. A. 547/42

వాది:—వాయిగండ్ల రంగయ్య.
ప్రతివాది:—ముప్పోజు గోవిందయ్య.
1 ప్రతివాది ముప్పోజు గోవిందయ్యకు.

వాది నీపైన సొందిన ప్రిలిమినరి డిక్రీని ఫైనలుడిక్రీ చేయించుమని దాఖలు చేసిన అర్జీ విచారించుటకు 10-10-42 తేదీకి వాయిదా వేయబడినది. అదినం ఉదయం 10 గంటలకు నీవాక్షేపణ తెలపనిచో నీపరోక్షమందు తీర్మానించుదురు.

మార్కాపురం 24-9-42 } యం. నీలకంఠయ్యర్, బి.ఏ.బి.ఎల్., వాదికరక్షకులు.

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో
S. C. No. 98 of 1942

వాది:—జగన్నాథ మొదలి
ప్రతివాది:-చిత్తూరు తాలూకా కామినేపల్లి గ్రామం తిరుపిధి సాలి వెంకటసామి.

పై నెంబరు దావా 19-10-1942 తేది ఉదయం 11 ఘంటలకు విచారణకై వాయిదా వేయబడియున్నదని యిందు మూలముగా తెలియచేయడమైనది.

చిత్తూరు 25-9-42 } P. S. రామచంద్రఅయ్యర్, వాది అడ్వొకేటు.

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో
S C. No. 241 of 1941.

వాది:—కొనురపల్లి సుబ్రహ్మణ్యంశెట్టి.
ప్రతివాదులు:—1. కె. ఎం. గోవిందుసామి నాయుడు, 2. కె. ఎం. మాణిక్యం నాయుడు.
2-వ ప్రతివాదికి నోటీసు

ఇందుమూలముగా తెలియజేయున దేమనగా 25-6-1938 తేదీలో మీ యిరువురున్ను పైవాదికి వ్రాసియిచ్చిన ప్రోనోటు బాపత్తు రు 118-9-0 లను రాబట్టుటకై వాది మీపై తెచ్చియుండు దావా 1.10.42 తేదీకి విచారణకు వాయిదా వేయబడియున్నది.

ఆదినము 11 గంటలకు నీవు హాజరుకాని యెడల ఎక్స్‌పార్టీగా తీర్మానించబడునని నీకు తెలియచేయడమైనది.

చిత్తూరు, 25-9-42. } వి. వెంకటసుబ్బయ్య, వాది అడ్వొకేటు.

మద్రాసు కార్పొరేషను
1919 సం॥ మద్రాసు సిటీ మునిసిపల్ చట్టము 4 సెక్షన్ 122 & 124 (3) నందలి ప్రకటన

స్వరణచేయబడిన 1936 సం॥రము మద్రాసు మునిసిపల్ ఆక్టు సెక్షన్ 122 (1) & 124 (3) క్రింద మద్రాసు కార్పొరేషన్ కమిషనరుకు యిచ్చిన అధికారాన్ని బట్టి యిందుమూలంగా తెలియపర్చునదేమనగా, ది 28-9-1942 తేదీలగాయతు:—

(1) పిఠేలో అడ్డుగ యివ్వబడి మునిసిపల్ ఆఫీసులో రిజిస్టరుచేయబడిన ప్రతి బండికి నిర్ణయించిన మునిసిపల్ సెంబరును, 1943 సం॥ మార్చి 31-వ తేదీతో అంతమగు 1942-43 రెండవ అర్ధసంవత్సరాంతమువరకు సదరు బండికి బిగించియుంచవలెను.

(2) పిఠేలో యుండి, మునిసిపల్ ఆఫీసులో రిజిస్టరు చేయబడిన ప్రతి సైకిళ్ళు, ట్రైసికిళ్లునకు నిర్ణయించిన మునిసిపల్ సెంబరును 1943 సం॥ మార్చి 31 వ తేదీతో అంతమగు 1942-43 రెండవ అర్ధసంవత్సరాంతమువరకు, సదరు సైకిళ్ళు లేక ట్రైసికిళ్ల ముందు చక్రము యిరుసు రిమువైపుగట్టుకు బిగించియుంచవలెను.

(3) మద్రాసు సిటీలో యుండి మునిసిపల్ ఆఫీసులో రిజిస్టరు కాబడిన ప్రతి బండికి నిర్ణయించిన మునిసిపల్ సెంబరును, 1943 సం॥ మార్చి 31-వ తేదీతో అంతమగు 1942-43 రెండవ అర్ధ సంవత్సరాంతము వరకు సదరు బండి యిరుసుయొక్క వెనుక భాగమున బిగించియుంచవలెను.

రిప్పన్‌భవనములు 25-9-42 } ఒ. పుల్లారెడ్డి, కమీషనరు.

గంటలపంచాంగం

చిత్రభానునం॥ భాద్రపద బ॥ తృతీయ
1942 సం॥ సెప్టెంబరు 27 ఆదివారం
అ॥ తృ॥ 6.53 అ॥ ప 1-15 వర్జ్యం ప 9-6 మొ 10-46 కు.
బు॥ చతుర్థి సెప్టెంబరు 28 సోమవారం
పో॥ ప॥ 7-46 రా ప 2-37 వర్జ్యం రా 3-15 మొ 5-18 కు.



1942-వ సం॥ సెప్టెంబరు 26 తేది శనివారము

సిటీపోలీసు ఆక్టు సవరణ

మదరాసు సిటీ పోలీసు శాసనమును సవరించుటకు ప్రభుత్వమువారిపుడు ప్రకటించిన సవరణచట్టము, నిరాక్షేపణీయమైనదిగాదు. క్రిమినలు ప్రొసీజరు కోడు 167 సెక్షనుప్రకారము పోలీసువారిచే అరెస్టు చేయబడిన వారిని రిమాండునం దుంచుటకు అధికారము మేజిస్ట్రేటులకే గలదు. సిటీపోలీసు ఆక్టునందలి 7-వ సెక్షనునందు పోలీసు కమిషనరుకు గూడ కొన్ని మేజిస్ట్రేటు అధికారములు ప్రత్యేకముగ నొసగబడెను. అట్టి మేజిస్ట్రేటు అధికారములను డిప్యూటీ కమిషనరులకు గూడ నొసగుట కీ సవరణచట్టము ముద్దేశించుచున్నది.

పోలీసు ఉద్యోగులకు మేజిస్ట్రేటు అధికారముల నొసగుట చాల ఆక్షేపణీయమగు విషయము. నేరాన్వేషణలయందు, పోలీసుశాఖ ఇంచుమించు ఒక పార్టీ నంటిది. అరెస్టు చేయబడిన నిందితునకు పోలీసు అధికారులు ప్రతికక్షుల వంటివారు. ఉభయపక్షములకును మధ్య న్యాయమొనర్చుట మేజిస్ట్రేటుయొక్క ధర్మము. ఈధర్మమును పోలీసు అధికారికే ఒసగినయెడల—అతడెంత పెద్ద యుద్యోగియైననుగూడ— నిందితునకు న్యాయము జరుగుట కష్టము. పోలీసు అధికారుల చర్యలగురించి వీరు, ఆ శాఖతో సంబంధములేని మేజిస్ట్రేటులవలె నిష్పాక్షికముగ నుండజాలరు. అందును, ఈ సవరణవలన, డిప్యూటీకమిషనరుల కొసగదలచిన "రిమాండు" అధికారములు స్వల్పమైనవిగాపు. క్రి. ప్రొ. కోడు 61-వ సెక్షనుక్రింద, ఏ నేరమునకు గాని అరెస్టుచేయబడిన వ్యక్తిని 24 గంటల కాలము మాత్రమే నిర్బంధముసం దుంచుటకు పోలీసు ఆఫీసరులకు అధికారము గలదు. ఆలోగా తమ విచారణను పూర్తి చేసుకొనజాలకపోయినచో— పోలీసు అధికారులు నిందితుని మేజిస్ట్రేటు యెదుటకు దీసుకొనిపోయి, మరికొన్నిరోజులు నిర్బంధముసం దుంచుటకు అనుమతి నొసగవలెనని కోరవలెను. అట్లు కోరునపుడు, నిందితుడు నేరమొనర్చెనని నమ్ముటకు తమకుగల ఆధారముల నన్నిటిని మేజిస్ట్రేటునకు నివేదించవలసియున్నది. ఆ వివరములన్నిటిని పరిశీలించి, నిందితుని నిర్బంధముసం దుంచుట న్యాయమా కాదా యను విషయమును జాగ్రత్తగ నాలోచించుకొని, నిందితుని నిర్బంధముసం దుంచుటకు గాని, లేక వదలివేయుటకు గాని మేజిస్ట్రేటు ఉత్తరువుచేయవచ్చును. ఈవిధముగ 15 రోజులకంటె ఎక్కువ కాలము రిమాండునం దుంచుటకు మేజిస్ట్రేటులకు గూడ అధికార మొసగలేదు. పోలీసు ఉత్తరువు చేయు "రిమాండు" లందు గూడ భేదములు గలవు. అది పోలీసువారి "కస్టడీ" గాని, లేక జైలు "కస్టడీ" గాని, కావచ్చును. వీనిలో పోలీసువారి "కస్టడీ"యం దుంచుటకు— ప్రత్యేకముగ రాష్ట్రీయప్రభుత్వవారు ఉత్తరువుచేసిన నేతప్ప— మూడవ తరగతి మేజిస్ట్రేటులకుగాని, రెండవ తరగతి మేజిస్ట్రేటులకుగాని ఏవిధమగు అధికార ముండదని క్రి.ప్రొ. కోడు 167 సెక్షనునందు స్పష్టముగ నిషేధింపబడెను. దీనినిబట్టి శాసననిర్మాతలు—"రిమాండు" అధికారము చాలపెద్దదనియు, యెంతయో జాగ్రతతోడను, బాధ్యతతోడను ఉపయోగించవలసిన న్యాయనిర్ణయ విభాగమునకు సంబంధించినదనియు పరిగణించినటుల స్పష్టమగుచున్నది.

పదిహేను దినములకాలము పౌరులస్వాతంత్ర్యముల భంగపరచి, కారాగారాది నిర్బంధములకును, తత్సంబంధము లగు న్యూనతకును, ఒక పౌరుని గురిచేయుట, సామాన్య మగు కార్యము గాదు. ఈ యధికారమును పోలీసు కమిషనరున కొసగుటయే ఆక్షేపణీయము. దాని నిపుడు ఆతని తాబేదారు లగు డిప్యూటీ కమిషనరుల కొసగుట మరింత ఆక్షేపణీయము. నిందితులపై నేరాన్వేషణ కార్యములతో కమిషనరుల కంటె డిప్యూటీ కమిషనరుల కెక్కువ సంబంధ ముండును. అందుచే వారు కమిషనరువలెగూడ నిష్పాక్షికముగ విచారింప గల్గుట కష్టము. అందును "పోలీసు కస్టడీ" విషయమున రెండు మూడు తరగతుల మేజిస్ట్రేటుల అధికారములకు శాసనమునం దేర్పరుపబడిన పరిమితులైనను, డిప్యూటీ కమిషనరుల కొసగు అధికారముల సందర్భమున పాటించినటుల లేదు. నిందితులను 'పోలీసు కస్టడీ'యం దుంచుటవలన, చాల అక్రమములకు అవకాశమేర్పడును. కనుక ఒకవేళ ఇతరవిధములగు "రిమాండు" అధికారమును డిప్యూటీ కమిషనరులకు ఇచ్చినను గూడ, "పోలీసు కస్టడీ"యం దుంచుటకు వుత్తరువుచేయు నధికారమును మాత్ర మొసగరాదు. అంతేగాక యిపు డీ మార్పు చేయుటకు జెప్పెడి కారణములును యుక్తములుగ లేవు. పోలీసువారు వెంటనుండి ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుయెదుట హాజరుపెట్టుటకు నగు ఖర్చు తగ్గునని గాని, మేజిస్ట్రేటు కాలము వృథ యగునని గాని తలంప నక్కర లేదు. మేజిస్ట్రేటుల యెదుట హాజరుపెట్టుటయే సవ్యమైనపని.

టన్యాంగువద్ద జపాను అపజయము

కిన్వాకు తూర్పున చైనాసేనలు చేరెను

నంకింగు, సెప్టెంబరు 25:—

చైనాలోని చిక్యాంగు పరగణాము ఖ్యపట్టణమగు కిన్వా నగరమునకున్నూ, కోస్తాకున్నూ మధ్యగా నున్న టన్యాంగు పట్టణ పరిసరప్రాంతములు చైనాసేనల వశమయ్యెను. కిన్వా నుండి కులభంగా మిత్రమండలి విమానాలు జపానుపై దాడిజరపి బాంబులు వేయగలవు. కిన్వాకు వెనుకపైపున చైనాసేనలు చేయుటవల్ల కిన్వా నగరం చైనాసేనల వశమగుటకు సిద్ధముగానున్నది.

నాల్వైపై బ్రిటిషు విమానదాడి

లండను, సెప్టెంబరు 25:—

నేడు శుక్రవారము సాయంకాలము నాల్వే ముఖ్యపట్టణమైన ఆస్లోపుర ప్రతిషు బాంబువిమానాలు దాడి జరిపి బాంబులు వేసెను.

స్టాలినుగ్రాడుకు గండంగడచినది

శత్రువుకు తీవ్రమగు అపజయము

కాకససులో యుద్ధతీవ్రత

మాస్కో, సెప్టెంబరు 25:—

"స్టాలినుగ్రాడులో రష్యనులబలమును నాశనము చేయుటకై 200 జర్మనుటాంకులు, లారీలవరుసలలో నిండియున్న వేలకొలది జర్మను సైనికుల సహాయముతో సంరంభించెను గాని రష్యనుల శౌర్యమునకు అగజాలక చివరకు నలుదిక్కులకు పారిపోయెను. శత్రువు పురోకమారు భీషణమగు ప్రయత్నము చేయవచ్చును. అదియు ఈ విధముగా వ్యర్థమగుననియే తోచుచున్నది" అని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు.

రాయిటరు ప్రత్యేక విలేఖరి పంపిన వృత్తాంతములో ఇంకను ఈ క్రింది విశేషములు గలవు:—

గండము గడచినదనుటకు సూచనలు

"స్టాలిన్‌గ్రాడు నగరమునకు గండము తప్పినదనుటకు పైన తెలిపిన జర్మను పరాజయమేకాక మరికొన్ని సూచనలుకూడ కనబడుచున్నవి. నగర ఉత్తర భాగమునకు వెలుపలనున్న తమసైన్యముయొక్క వామపార్శ్వమును రక్షించుకొనుటకై జర్మనులు మరి కొంతసేనను అచ్చటికి పంపవలసివచ్చెను. అచ్చటి రష్యనుసేన శత్రువును పారద్రోలి రెండు కొండలను ఒక గ్రామమును పట్టుకొనుటవల్ల, నగర ఉత్తరభాగములో నీళ్లలో పోరుచున్న రష్యనుసేన కతి సమీపమునకు వచ్చెను.

ఈ రెండునేనల కలయికవల్ల శత్రుసైన్యమునకు పట్టిడి బాగా ఎక్కువగును.

వాల్గాచేరుకొను శత్రుయత్నము విఫలమైనది

స్టాలిన్‌గ్రాడు పడదనుటకును రష్యనులు విజయమందుదు రనుటకును మరొకసూచన యేమనగా, నగరములో ఒక పెద్ద వీధినుండా నగరమునకు తూర్పు సరిహద్దు అగు వాల్గా నదీతీరమును చేరుకొనుటకుగాను, శత్రువు తీసికొన్న ప్రయత్నమంతయు బూడిదలో పోసిన పన్నీరువలె ఎందుకును పనికిరాకుండ పోవుట. నిన్న సుమారు పదిమారులు ఇందుకుగాను శత్రువు దాడి పెడలెను. పదిదాడులను రష్యనులు నిలువరించి వెనుకకు మళ్లించిరి. ఈపోరిలో ఇళ్లన్నియు కూలిపోయినవి. ఇంకను నేలమట్టము కాకుండ మిగిలిన కొలదిగృహములలో నున్న జర్మనులను రష్యనులు వెతికివెతికి వధించిరి.

రష్యనులు విజయము సాధింపగలగనుటకు మరొక సూచనవాల్గామీదుగా క్రొత్త రష్యను సేనలరాక."

రష్యనుప్రకటన

రష్యా ప్రభుత్వమువారి క్రింది ప్రకటన గావించుచున్నారు:—

"నగర ఉత్తర భాగమునకు వెలుపలతమ కాల్బలము దుస్థితినుండి తప్పించుటకై శత్రువు నిలువలో నుంచిన క్రొత్తకాల్బలములను విమానములను పంపెను. ఈసేనలు తిరుగుదాడులు ప్రారంభించినవిగాని ఒక్కటియైనను సఫలము కాలేదు. 1500 మంది జర్మనులు మరణించిరి. కొందరిని ఖైదీలుగా పట్టుకొంటిమి. ఇచ్చట ఒక ముఖ్యమైనరోడున్నది. దానిని పట్టుకొనుటయే ఉభయపక్షముల సంకల్పము.

నగరము లోపల బకలీధిలో ఒక శత్రు సైనికదళము నిర్మూల మొనరింపబడెను. కొన్ని ఇళ్లలో దాగబడి శత్రు సైనికులు రష్యను సేనయొక్క పార్శ్వమును అటకాయించుట కుద్దేశించిరి గాని రష్యనులే ముందుగా తిరుగుదాడి ప్రారంభించుటవల్ల ఇట్టి ప్రయత్నము జరుగలేదు."

నీటి సప్లయి

నగరములో నీటి సప్లయి విధానము ఇంతవరకు పాడు కాలేదు. రష్యనుసేనకు ఆహారము సప్లయి యగుచుండేయున్నది.

వాల్గాలో మందుగనులు

వాల్గాలో జర్మనులు ప్రేలుడు మందుగనులను నాటిరి గాని వాటిని ఒరుసుకొనకుండ జాగ్రత్తగా రష్యనుల పడవలపంక్తులు నది సమీపమున్న నగరములోనికి సైనికులను ఫిరంగులను మందుగుండ్లను తీసికొనివచ్చునవి.

జర్మను సైనికనష్టము

కనబడిన వార్తలలో స్టాలిన్‌గ్రాడు వద్ద 25 వేలమంది జర్మనులు మరణించిరని రష్యను సైనికాధికారి చెప్పెను.

జర్మను టాంకులు

జర్మనులు చిన్న టాంకులద్వారా నుండి బరువైనపెద్దటాంకులవరకు గల వివిధములగు టాంకులను, వాల్గా తీరమునకు కొనిపోవు నగరవీధులలో విచ్చలవిడిగా ఉపయోగించుచున్నారు. ఏ తీరునకైనను వాల్గాతీరమును చేరుకొనుట వారి సంకల్పము. వాల్గాతీరమును చేరుకొనినచో, ఆనదిమీదుగా నగరములోనికి క్రొత్త రష్యను సేనలు సప్లయి అగు రాకుండ అడ్డుపడుటకు వీలుండును.

జర్మనుల సంఖ్యాధిక్యత

చాలాచోట్ల జర్మను సైనికుల సంఖ్యయే హెచ్చుగానున్నది.

రష్యనులనిబ్బరమే వారి పురోగమనమును ఆటంకపరచుచున్నది.

కాకససు రంగం

మాస్కో, సెప్టెంబరు 26:—

కాకససు రంగంలో యుద్ధము బాగా తీవ్రత వహించినది.

కాకససు తూర్పుభాగమున మజ్దాక్ ప్రదేశములో ఒకచోట జర్మనుసేనను రెండు వైపులనుండి వచ్చి రష్యను సేన చుట్టుముట్టెను. కాని బంకొకచోట జర్మనులు రష్యను సేనలలో సందుచేసికొనిరి.

మజ్దాక్ ప్రదేశములో రష్యను రక్షణలను భేదించుటకు శత్రువు చేసిన గొప్పప్రయత్నము విఫలమైనదనియే చెప్పవచ్చును.

ఇరుకైన ఒకచోట శత్రువు గొప్ప కాల్బలమును వెనుకనుంచి 35 టాంకులను ముందు పంపెను. 35 లో 20 టాంకులు నాశనమైనవి. కాల్బలము వెనుకకు వెళ్లివేయబడెను. ఒకరోడుమీద ట్రక్కులలో వచ్చుచున్న జర్మనుల మందుగుండు సామగ్రి రష్యనులు నిప్పంటించిరి.

కాకససు పడమటి భాగమున నవరా నిస్కుకు దక్షిణమున 3 రోజులలో 2 వేల మంది జర్మనులు హతులైరి.

ఇతర రంగములు

మాస్కో, సెప్టెంబరు 25:—

లెనిన్‌గ్రాడు రంగంలో సిన్యావినో ప్రదేశంలో శత్రువు రష్యనులను మొదట వెనుకకు నెట్టెనుగాని రోమముతో రష్యనులు తిరిగి దెబ్బకొట్టగా వెనుకకు తగ్గెను.

మాస్కో రంగంలో రెండువేలమందిని సంహరించి మూడు స్థలములను రష్యనులు వశపరచుకొనిరి. చుట్టు ముండ్లతీగెలు గల రక్షణస్థానములలో శత్రువు తలదాచుకొనుచున్నాడు.

వరోనెజు రంగంలో పట్టుకొన్న స్థలములలో కొద్దిపడి క్రొత్త స్థలములను పట్టుకొని రష్యనులు ప్రతాపము చూపుచున్నారనియు, వందలకొలది జర్మనులు యుద్ధస్థలములలో మరణించిరనియు రష్యను రేడియో చెప్పినది.

రేడియో సెట్లు

(:)

మధ్యరాష్ట్రప్రభుత్వ నిర్ణయం

నాగపూరు, సెప్టెంబరు 24:—

మధ్యరాష్ట్ర ప్రభుత్వంవారి క్రింది ప్రకటన గావించుచున్నారు.—

శత్రు రేడియో స్టేషనులు వ్యాపింపచేస్తున్న శాంతభంగకర ఘోషణలకు సంబంధించిన పలహాలు, వార్తలు, వదంతులు ప్రచారం కాకుండా ఆపు నిమిత్తంతో రేడియో సెట్లను రాష్ట్రప్రజలట్టి అక్రమకార్యములపై ఉపయోగింపకుండునట్లు చూచుటకు రాష్ట్రంలోని రేడియో సెట్లపై ప్రభుత్వం కంట్రోలు చలాయింపనిశ్చయించియున్నది. ప్రభుత్వ ప్రతిపత్తులను వారు శత్రురేడియోల ప్రచారసారాంశములను యీదేశంలో కరపత్రాలమూలమున వ్యాపింపచేస్తున్నారు.

ఈప్రచారం ముఖ్యంగా విద్యార్థులకు హానికరముగా పరిణమిస్తున్నది. రేడియో సెట్లను అక్రమకార్యాలపై వాడకుండా చేయుటకు రాష్ట్రీయప్రభుత్వము కంట్రోలును విధింపనుద్దేశించియున్నది.

ఎక్కడికిగాని రేడియో సెట్లు యజమాని తమ సెట్లను అక్రమకార్యాలపై వాడుచున్నట్లు సంశయింపతగిన యధేచ్ఛ వాడి తెలిసినచో వాటిని జప్తుచేయుటకు పోలీసు డిప్యూటీ కమిషనర్లకు అధికార మివ్వబడుచున్నది.

(అ. ప్రె.)

సాలమను దీవులవద్ద అమెరికను విమానదాడి

పసిఫికు యుద్ధరంగాల పరిస్థితులు

వాషింగటను, సెప్టెంబరు 26:—

సాలమన్ దీవులవద్దనున్న గిజో దీవి మీదను లెకాటా అభాతరుమీదను అమెరికను విమానాలు బాంబులు జపాను నావలపై బాంబులు వేసెను.

న్యూ బ్రిటనులో రబాలు దేవులోనున్న జపాను నావలమీద కూడా మున్నరాత్రి బాంబులు వేయబడెను. రాత్రి సన్నివేశాగానే ఉన్నది. అమెరికావారి 4 ఇంజన్లు గల ఆకాశదుర్గము లనబడు పెద్ద బాంబు విమానాలు యీదాడి సల్పెను. అమెరికను విమానాలను అడ్డగించుటకు జపాను విమానాలు రాలేదు. వాయిరోపిదద్ద శాస్త్రపంతెన యొకటి కలదు. ఈ పంతెనను అమెరికను విమానాలు ధ్వంసం చేయుచునే యున్నవి. జపానువారు దానిని తిరిగి మరమ్మతు చేయుచునేయున్నారు.

కుమాసీనదిని జపానువారు దాటుచున్నారు. ఒవను ప్లాన్లీ పర్వతప్రాంతముల వద్దనున్న జపానుసేనలకు యుద్ధ సామగ్రిని సప్లయి చేయుటకు ఆ నదిని దాటుచున్నారు. ఆ నదిని దాటుటకు ఆ క్రొత్త పంతెనవిరుగుగా పోవాలి అందువల్ల ఆక్రొత్త పంతెనను అమెరికను విమానాలు ధ్వంసం చేయుచున్నవి.

న్యూగినీలో కకోడావద్ద నున్న విమానాశ్రయము మీద అమెరికను విమానాలు బాంబులు వేసెను.

సాలమనుదీవులలోని, బూకాదీవివద్దనున్న విమానాశ్రయముపై బాంబులు వేయబడెను.

న్యూగినీలోని మోరెస్బీకేవుకు 32 మైళ్ల ఉత్తరంగా ఉన్న అయోకీ బాయివద్ద పరిస్థితులు చక్కబడినవి.

థైయోలా నుండి నావురోవరకు జపానుసేనలు రాకుండాఅరికట్టబడుచున్నవి. అచట ఆస్ట్రేలియను ఫిరంగిదళములు పోరాడుచునే యున్నవి.

సాలమనుదీవులలోని సాన్టాయిసాబెలు అనుదీవివద్ద జపానురవాణానావలు కలవు. అదీ సాలమను దీవులలో జపానువారికి చాలా పెద్ద ఆయువుపట్టు ప్రధానస్థానం. దానిమీద శుక్రవారంరాత్రి అమెరికను ఆకాశదుర్గ బాంబు విమానాలు దాడివెడలెను.

గుడాల్‌కెనాల్ దీవిలోని అడవులలో ఉన్న జపానువారిని అమెరికనులు పంటాడి తరుముచున్నారు.

జిబ్రాల్టరుపై శత్రువిమానదాడి

జిబ్రాల్టరు, సెప్టెంబర్ 25:—

గురువారం రాత్రి 10-30 గంటలకు జిబ్రాల్టరుపై కొలది ఇటాలియను విమానాలు ఎగిరి బాంబులువేసెను. జననష్టము సాన్తుసష్టము ఏమీలేదు. శత్రువిమానాలను విమానధ్వంసఫిరంగులు పారదోలెను.

లండను, సెప్టెంబరు 25:—

చైనాలో ఇండియా ప్రభుత్వం తరఫున ఉన్న ఏజంటు జనరలు అనుసర్ జ్వాల్లా భానుగారు చైనానుంచి యిండియాకుమరలి వచ్చుచున్నారు. నేడు సాయంకాలం చంగకైషేకుగారిని కలిసికొని మాట్లాడిరి.

అలిండియా రేడియో

మదరాసు, సెప్టెంబరు 26:—

నేడు సాయంత్రం 5 నుండి 5-45 వరకు యస్. రాజేశ్వరరావు, శ్రీమతి బాలసరస్వతి గారలు కచేరి పాడుతారు.

రాజారామ్‌మోహన రాయలవార్షికము:- దక్షిణ ఇండియా బ్రహ్మసమాజ మందిరము, 135 అన్నాపిల్లైవీధి, జార్జిటౌనులో రేపు 27 వ తేదీ ఆదివారము ఉదయము 9 ఘంటలకు ఈశ్వరోపాసన - ధర్మప్రసంగము జరుగును. జయంతి బ్రహ్మోపదేశగారు బ్రహ్మసందేశము గూర్చి ప్రసంగము చేయుదురు.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 26:—		12-30 నం.
పవరను 1-కి	(టోకుధర)	42-8-0
పవరను 1-కి	(చిల్లరధర)	42-10-0
షెట్లా బంగారు	(తులం)	57-0-0
గోల్డుమూహా తులము 1-కి		56-6-0
సీమువెండి తులము 100-కి	(రెడి)	91-8-0
బారు వెండి ,,	(నాయి)	
వెండి తులం	1-కి	0-15-0

పుస్తకములు

చదరంగపు - జైబిలీ - కొనాలు	రూ. 4-0-0
మహాభారతము జీవితములు	,, 2-0-0
శ్రీ కృష్ణచైతన్యచరితము	,, 2-0-0

మూడు ఒకేసారికొనువారికి రు. 6-0-0 మాత్రము పోస్టేజి రు. 1-6-0 వేరు.

వి. వి. రత్నశర్మ, దుగ్గాగ్రహారం, బెజవాడ.

కావలెను

మూడెన్లబోర్డు యిండస్ట్రియల్ స్కూలునకు నెలకు రు. 30-2/1-50 లదేశం మీద, పేకుకర్రీలు, సోఫాలు, వగైరా తయారుచేయు పని నేర్పుటకు, అర్హతలు గల తెలుగు తెలిసిన ఉపాధ్యాయుడు కావలెను. వయస్సు, కులం, అర్హతలు, తెలుపుతూ దరఖాస్తులు యోగ్యతా పత్రాలతో సహా, నాకు 30-9-42 తేదీ లేక యీలోగా చేరేటట్లు పంపుకోవచ్చును.

స్పెషల్ ఆఫీసరు,
జిల్లాబోర్డు, గుంటూరు.

ప్రకటన

"తెలుగు యింగ్లీషు చదువుకొని యుండి ఆయిలు యింజనులు గ్యాసు యింజనులు విషయమై సంపూర్ణజ్ఞానము అనుభవముకలిగి వాటిని సమర్థతతో మరమ్మతు చేసి సక్రమముగా నడుపగల డ్రైవరు కావలెను. వివరములతో మాకు వెంటనే దరఖాస్తులు పంపవలెను.

శ్రీ సూర్యనారాయణ
స్పిన్నింగు అండ్ వీవింగు మిల్సు,
పందలపాక, తూర్పుగోదావరిజిల్లా."

నోటీసు

ఇందుమూలముగా తెలియజేయున దేమనగా, కోన్నపల్లి (మూనేపల్లి) వాస్తవ్యుడు ఆయుర్వేద వైద్యుడు, చనిపోయిన కొన్నకంటి సత్యనారాయణశాస్త్రిగారి తరఫున జారీచేసిన పాలసీ నెం. 13679 పోయినదని తెలిసినందున యీ తేదీలగాయతు నెలరోజుల్లోగా యేవిధమైన ఆక్షేపణలు మాకు చేరకున్నచో పై పాలసీ సర్టిఫికెట్టును పొందిన, సదరు చనిపోయిన పాలసీదారుని భార్యయగు శ్రీమతి కొన్నకంటి మహాలక్ష్మమ్మగారి క్లెయిమును, మా బోర్డు ఆఫ్ డైరెక్టర్లు అంగీకరించిన సందర్భంలో సదరు క్లెయిమును ఆమెకు పరిష్కారం చేయడమగును. సెక్రటరీ,
ట్రాపికల్ ఇన్సూరెన్సు కం. లిమిటెడ్, న్యూఢిల్లీ సర్కస్, పో. బా. 21 న్యూఢిల్లీ.

బహిష్టు, గర్భము ఏ కారణముచే నైనను 4, 5, మాసములుగా రాలిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భస్రావంటు రిజిష్టర్డు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.

సంతాన నిరోధము సెంటు రిజిష్టర్డు. శర్మయువారు. ఆరోగ్యమును, దీర్ఘకాల సుఖమును సూచించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- లొట్టాలి కము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయబడు.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A,P,M.)Calcutta.
Phone South 308.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతము లయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కేటలాగు ఉచితము.

న్యూ గ్లోబ్ NEW GLOBE
ఫోన్: 86266.
26-9-42 శనివారమునుండి
ప్రతిరోజు నం 3-30, 6-30, 9-30 అను ప్రదర్శనాలు
27-9-42 ఆదివారం ఉదయం నం 10 అను ప్రదర్శనం
పాల్గొనుచుంటివారి
"THERE IS MAGIC IN MUSIC"
నటీనటులు:
ALLAN JONES..... SUSANNA FOSTER,
ప్రత్యేక ఆకర్షణలు మిట్టివారలున్నూ
"ONE HUNDRED MILLION WOMEN"
(F. A. B.) గారు తీయబడును.

వారోత్సవ చిత్రము:—
"OUR NEIGHBORS - THE CARTERS.'

ROXY రాక్సీ
26-9-42 శనివారమునుండి
ప్రతిరోజు నం 3-30, 6-30, 9-30 అను
SONJA HENIE... JOHN PAYNE
నటించిన
"SUN VALLEY SERENADE"
ఆటలు, సంగీతం, అందాలు, నాట్యాలు.

29-9-42 సోమవారమునుండి
ALICE FAYE ...TYRONE POWER ALJOHNSON
నటించిన
"ROSE OF WASHINGTON SQUARE"

అడ్రసు మార్పు
ది పోస్టల్ అండ్ ఆర్. యం. యస్. కోఆపరేటివ్ బెనిఫిట్ ఫండ్ లిమిటెడ్
నెం. X, 3, మద్రాసు.

ఈ పైగానుకు ఆఫీసు మంథలోనం నుండి మార్చి ది 1942 సం॥ ఆక్టోబరు 1-వ తేదీ నుండి మద్రాసు, త్యాగరాయనగరం నెం. 1, కొరప్పామి రోడ్డు నందు నెలకొల్పబడును.

ఉల్లాసముగల పిల్లలు కుటుంబమున కానందము. ఫ్లేవర్ & స్టైను వ్యాధి నుండి లివరైట్సుతో కాపాడుడు.

లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు : తణుకు పో॥ గోదావరి.

Allenburys Glycerine & Black Currant PASTILLES

అలెంబరీస్ పాస్టిలెస్

ఆదగ్గును నివారించును.

P2-1-37

అతిమూత్రము

అతిమూత్రమునకు శ్రేష్ఠమయిన నివారిణి. కాపల్ట్రా పారిస్ (ఫ్రాన్సు) లో నేషనల్ లేబొరేటరీవారే రిజస్టరుచేయబడి కంట్రోలు చేయబడు చున్న ఔషధము. వివరములుగల పుస్తకము ఉచితము. స్టాకిస్టులు : అప్పా అండ్ కో, మద్రాసు.

COPALTRA & CO., LTD. 34, New Bhatwadi St., Bombay. 4.

కోపాల్ట్రా

1 గంటలో యౌవ్వనము

రమణవిలాసిని

ఇది ధారణశక్తిని వృద్ధి చేసి వివాహితలకు పూర్వపు పొందికను కలిగించును.

వెల రు 1.

మదనమంజరి ఫార్మసి, 184 సైనాబజారు, మదరాసు.

ఏజంట్లు దాదుమల్లి : ఈశ్వరదాస్ అండ్ కో,
,, భీమవరం : టి. నారాయణమూర్తి అండ్ సన్సు
,, ఆకివీడు : వాకలపర్తి వెంకటేశ్వర్లు.
,, యెలమంచిలి:—వి. ఏ. కృష్ణ అండ్ కో,

SELLER'S LOTUS HONEY

సెల్లర్సు లోటస్ హనీ

కంటిజబ్బు లన్నింటికి, కాలరాష్ట్ర, పైత్యము అమోఘమైన చికిత్స. కెమిస్టు లందరివద్ద దొరకును. పుస్తకము ఉచితము. అనుకరణములు జాగ్రత—సెల్లర్సునే కొనుడు.

స్పెన్సర్ అండ్ కో, లిమిటెడ్., మద్రాసు.

మదనకామేశ్వరలేహ్యం

మేహము, నిస్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రమును వారించి మిక్కిలివీర్యవృద్ధిని బలమును ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/4 వి. పి. రు 0-7-0 క్యాట్లాగు యుచితము.

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా.

NIXOL VITALITY & ENERGY

శరీరమునకు సంబంధించిన విధులను ప్రతిరోజు సక్రమముగా నిర్వర్తించినయెడల ఆరోగ్యము బాగుగా నుండునని ప్రజలు తలంతురు. కాని ఆరోజులు గడచిపోయినవి. మానవుడు ఋషించు ఆహారములో నుండు సత్తువ, తాను పగలెల్ల పడ్డ శ్రమ, ఆదుర్దాల వలన కర్గిన బడలికను పోగొట్టగలంత బలవర్ధకమైనదిగాదు.

కృశించిపోవుచుటకు, జైవాహికజీవితములోని ఆనందమును పూర్తిగా అనుభవించుటకు "నిక్సోల్"ను వాడుడు.

"నిక్సోల్" స్త్రీలకొరకుగూడ తయారు చేయబడి ఆదేశములకు, ఆదేమోస్టరు ప్యాకింగులలో అమ్మబడుచున్నది. దీనిని గర్భధారణకాలమందును, ప్రసవానంతరముగూడ వాడవచ్చును.

పెద్దసైజు రు. 8, చిన్నసైజు రు. 3-4. పోస్టేజి అదనము.

త్వరితముగా అద్భుతఫలముల నిచ్చుటకు 'ప్రత్యేక నిక్సోల్' బహు ప్రశస్తములయినది. సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—

NASH & ELLIS, Prospect Chamber ANNEXE, FORT, BOMBAY.

పెనుగొండ దోపిడి కేసు

100 గురి పై శిక్ష రద్దు

పునర్విచారణ ఉత్తరువు

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, సెప్టెంబరు 24:—

గతనెల 18 వ తేదీని పెనుగొండ గ్రామములో లూటీ నేరము సందర్భమున శిక్షింపబడిన, టి. సత్యనారాయణ మున్నగువారికి వెరి 6 నెలలు కఠినశిక్ష విధించుచూ తీర్పు యిచ్చిన నరసాపురం జాయంటు మేజస్ట్రీటుగారి తీర్పులపై, ప, గోదావరిజిల్లా సెషన్సు జడ్జిగారి ఎదుట దాఖలుచేయబడిన అపీళ్ళలో జడ్జిగారు సోమవారంనాడు తీర్పొసంగిరి. శ్రీ జడ్జిగారు, క్రిందికోర్టు మేజస్ట్రీటుగారి విచారణ అనేక అశాస్త్రీయ పద్ధతులతోనూ, అక్రమములతోనూ కూడియుండెనని తీర్పును రద్దుచేయుచూ కేసంతయూ పునర్విచారణ గావింపవలెనని తమ తీర్పులో దల్పిరి.

ప్రాసిక్యూషను వాదన

ఈ కేసులో ప్రాసిక్యూషనువారి కథనమిది. ఈ కేసుకు సంబంధించిన 100 గురు నిందితులు, మరి కొందరు కలసి, అక్రమ సంఘముగా యొనగూడి, పెనుగొండ గ్రామములో ముఖ్యబజారులో ఆగస్టు 18వ తేదీ 11 గంటలు, 1 గంట మధ్య కొన్ని సాపులు లూటీచేసి, సుమారు రు 15000 విలువగల వస్త్రములు, నగలు, పప్పు దినుసులు వగైరా దొంగిలించిరి. అటుల దొంగిలింపబడిన ఆస్తిని, పెనుగొండ పోలీసుస్టేషన్ ఎస్.ఐ. ఆఫీసరుగారు పట్టుకొనిరి. అదే ఎం. వో. 1 క్రింద చేర్కొనబడిన ఆస్తి.

తరువాత నిందితులందరిపై యిండియన్ పీనల్ కోడు సెక్షనులు 147, 380 లేక 411 క్రింద ఛార్జీ దాఖలుచేయబడగా, నిందితులందరూ నేరమును అంగీకరించిరనియు, వారి అంగీకారము ఆధారముగా జేసికొని, జాయంటు మేజస్ట్రీటుగారు రొట్టెక్క నిందితునికి 6 నెలల కఠినశిక్ష విధించిరి.

నిందితుల వాదన

పై తీర్పుపై నిందితులు తమ అప్పీలులో ఈ క్రింది విషయములు వాదించిరి. క్రింది కోర్టులో విచారణ అతిత్వరితముగా కొనసాగింపబడియుండుటచే, సక్రమమగు విధానములవలంబింపబడలేదు. అందువలన విచారణయంతయూ నిందితులకు వ్యతిరేకముగా జరిగెను. నిందితులు చేసిరని ఆరోపింపబడిన నేరములు వేర్వేరైయుండగా, అందరినీకలిపి ఒకేసారి అన్ని నేరములకు విచారణ గావించుటకూడ అక్రమము. అందువలనగూడ నిందితులకు న్యాయము జరుగలేదు. నిందితులలో ఏ నిందితు డేవిధమగు నేరము జేసెనని ఆరోపింపబడెనో స్పష్టముగా విచారణలో దెలుపబడలేదు. ఏ నిందితునిపై ఏ సెక్షనుపై ఛార్జీచేయబడెనో కూడ తెలుపబడలేదు. నిందితులందరూ, 19 వ తేదీని అరెస్టుచేయబడిరి. మరునాడే వారందరూ, పెనుగొండ పోలీసుస్టేషనులో విచారింపబడిరి. వారిపైన దాఖలు చేయబడిన ఛార్జిషీటు కూడ 20 వ తేదీని దాఖలు చేయబడెను. ఇందువలన నిందితులు తమపై ఆరోపింపబడిన నేరమును దెలుసుకొనుటకుగాని, ఆలోచించుకొనుటకుగాని, అవకాశమనితోచిన లాయరును ఏర్పాటు చేసికొనుటకుగాని ఎట్టి వ్యవధియూ యివ్వబడలేదు. అదియేగాక, నిందితులు పోలీసుభయముచే తమ యిష్టమునకు వ్యతిరేకముగా నేరమును అంగీకరించి యుండిరి.

జడ్జిగారి తీర్పు

తమతీర్పులో జడ్జిగారీక్రింది విషయములు దెల్పిరి.

ఈ కేసులో నిందితులతరపు వాదించిన విషయములలో చాలావరకు యథార్థముగ కన్పడుచున్నది. ప్రాసిక్యూషను వారు చెప్పినదానిని బట్టియే, ఈ కేసునకు సంబంధించిన లానుసరించిగాని, విషయములనుసరించిగాని, జాయింటు మేజస్ట్రీటుగారు ఆలోచించనేలేదనియూ, ఈ కేసు విచారణ అతిత్వరగా ముగింపవలెననే తొందరలో వారు, కేసువిచారణలో అవలంబించవలసిన ముఖ్యవిధాన క్రమమును విస్మరించుటవలన నిందితులకు విరుద్ధముగా, కేసునడిచినది. కేసు విషయములను బట్టి, 2 గంట్ల వ్యవధిలో 7 రుకాణములు దోచబడినట్లు సుస్పష్టముగా తేలుచున్నది. ఈ 7 రుకాణములు దోచుటలోగూడ కూడా ఒకే దోపిడిసంఘ పాల్గొనియుండెననూ, నిందితులపై మోపబడిన నేరములనుబట్టియూ, పరస్పర విరుద్ధములయిన కారణములకు ప్రత్యేక ఛార్జీలు వారిపై దాఖలుచేయవలసియుండెను. అట్లు మోపినపుడే, వారిపై కేసులన్నియూ ఒకే విచారణలో విచారించుటకు వీలగును. 7, 8 రుకాణములు దోచబడగా, అది అంతయూ ఒకేనేరమని ఎట్లు భావింపబడినదో దురూహ్యముగ నున్నది.

త్వరితముగ విచారణ ముగించుట

విచారణ, నిందితులకెట్లు చేయబడిన 48 గంటలలో, అతిత్వరగా ముగింపబడుటవలన నిందితులకు అన్యాయము జరిగినది. అదికాక, జాయింటు మేజస్ట్రీటుగారు నిందితులకు సమీపమములో అత్యధిక సంఖ్యగల పోలీసులు లేకుండజేసి, నిందితులను భయపెట్ట నుద్దేశింపబడినదను అనుమానము లేకుండా విచారణ జరుగునట్లు జాగ్రత వహించి యుండవలసినది.

అక్రమసంఘం ఆరోపణ

జాయింటు మేజస్ట్రీటుగారి తీర్పులో ఎచటగూడ నిందితులందరూ కలసి అక్రమసంఘముగా జమకూడిరనిగాని, దోపిడియందు పాల్గొనిరనిగాని, వారందరూ ఒకే యుద్దేశముతో అపుడు చర్య జరిపిరనిగాని ఎచటనూ నిర్ణయింపబడియుండలేదు. అందువలన నిందితులందరి మధ్యనూ ఒకే అక్రమోద్దేశమున్నదని కాని, ఆ యుద్దేశముతో వారు వ్యవహరించిరనిగాని, నిర్ణయించుటకు వీలుగాకున్నది.

పై కారణములవలన జడ్జీగారు నిందితుల అప్పీలు అంగీకరించుచూ, అప్పీలు చేసినవారియు, చేయనివారిపైనగూడా విధింపబడినశిక్షలను రద్దుచేసి పునర్విచారణ జరుపవలెను పుత్తగ్వలిచ్చిరి.

ఈ కేసులో గవర్నమెంటు తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ ఆర్. వి. రామారావుగారునూ, నిందితులతరపున శ్రీ అడివి రామారావు, జంధ్యాల లక్ష్మన్న, బుద్ధిరాజు రాజభూషణరావు, శ్రీ ఎస్. కృష్ణాజీ తారంగార్లునూ వాదించిరి.

బెజవాడ గుడివాడలలో సభల నిషేధం

బాంకీలో కాంగ్రెసు లెక్కకాకితముల సోదా

ఆంధ్రదేశ పరిస్థితి

(మా విలేఖరుల వద్దనుండి)

గుడివాడలో 144 సెక్షను

గుడివాడ, సెప్టెంబరు 25:—

ప్రేమ యూనియను కాంగ్రెసువారిచే ఏర్పాటు చేయబడిన నిర్బంధ విధాన నిరసన దినోత్సవము సందర్భమున సభలను, ఉత్సవ యూరేగింపులను నిషేధించుచు గుడివాడ సబు డివిజనలు మేజస్ట్రేటు మహమ్మదు గౌసుసాహెబుగారు శ్రీ. ప్రో. కోడ్ 144 వ సెక్షను క్రింద పుత్తర్వులను జారీచేయించిరి. ఈ నిషేధపుటుత్తర్వు గుడివాడ రివిన్యూ డివిజను అంతకును వర్తించునటులను యీ రోజు మొదలు మూడు రోజులవరకు అమలులో నుండునటులను దెలిపిరి. ప్రజలు యీ యుత్సవములందు పాల్గొనరాదని హెచ్చరించిరి.

హాజరుకాని విద్యార్థులపేర్లు తెలుపవలెనని కోరిక

గుంటూరు, సెప్టెంబరు 24:—

హిందూకాలేజీ స్కూలు పాలకవర్గము వారిని హిందూకాలేజీ (కళాశాల) స్కూలులందు 21, 22వ తేదీలు (ఈనెల) ఎంతమంది విద్యార్థులు తరగతులకు హాజరైనారో, ఎంతమంది విద్యార్థులు కాలేదో సంఖ్య తెల్పవలెనని గుంటూరు పోలీసు సర్కిల్ ఇనుసుపెక్టరువారు, ఈ ప్రస్తుత రాజకీయ ఉద్యమమునకు సంబంధముగా తమకీ విషయము కావలెనని కోరిరి. పై పాలకవర్గమువారు కావలసిన సమాచారము వారికి తెలియజేయుచు, తరగతులకు హాజరుకానివారికి ఈ ప్రస్తుత ఉద్యమముతో యెట్టి సంబంధములేదని జవాబు వ్రాసిరి.

గుంటూరు విద్యార్థుల అరెస్టు

పోలీసువారు ఈ క్రింది విద్యార్థులను ఈవారములో అరెస్టుచేసిరి.

శ్రీయుత కే. వి. బసవయ్య (బి. ఎ., జూనియరు, ఆంధ్ర క్రైస్తవ కళాశాల, గుంటూరు, శ్రీయుత పి. ముఖ్యప్రాణరావు (ఇంటరు సీనియరు, హిందూ కాలేజి) కొకర్ల అంబరావు, బ్రాడిపేట నివాసి) వీరందరు కళాశాలల ద్వారములవద్ద పికెటింగు చేసినందున అరెస్టుచేయబడిరి.

శ్రీయుతులు నేతిచలపతిరావు, పి. రామసుబ్బయ్య, కట్టయ్యగారలను మరికొందరిని గుంటూరు సబు జైలునుండి వెల్లూరుకు తీసుకొనిపోయిరి.

బెజవాడలో సభల నిషేధం

బెజవాడ, సెప్టెంబరు 25:—

బెజవాడలో ఒక సెక్షను ప్రజలు తెలియగ్రాము తీగెలు తెగగొట్టుటకు రైలుపట్టాలు తీసివేయుటకు శాసనోల్లంఘన జరుపుటకు మీటింగులు పూరేగింపులు జరుపుటకు మరియు శాంతియుతముగా వృత్తి జరుపుకొను నట్టివారిని పుర్యోగులను పికిటింగుచేయుటకు ఏర్పాటులు జరుపుచున్నట్లు తెలియవచ్చినట్లును, అటుల జరిగినయెడల శాంతికి యుద్ధప్రయత్నములకు భంగముకలుగునని యుగనుక ఇప్పటినుండి రెండుమాసములవరకు బెజవాడ మునిసిపల్ సరిహద్దులలోపల మీటింగులు ఊరేగింపు మొదలగునవి ఏవీ చేయరాదని నిషేధించుచూ బెజవాడ సబు మేజస్ట్రేటుగారు గత రాత్రి పుత్తరువులు చేసిరి.

నిందితులకు అన్యాయము జరిగినది. అదికాక, జాయింటు మేజస్ట్రేటుగారు నిందితులకు సమీపమములో అత్యధిక సంఖ్యగల పోలీసులు లేకుండజేసి, నిందితులను భయపెట్ట నుద్దేశింపబడినదను అనుమానము లేకుండా విచారణ జరుగునట్లు జాగ్రత వహించి యుండవలసినది.

అక్రమసంఘం ఆరోపణ

జాయింటు మేజస్ట్రేటుగారి తీర్పులో ఎచటగూడ నిందితులందరూ కలసి అక్రమసంఘముగా జమకూడిరనిగాని, దోపిడియందు పాల్గొనిరనిగాని, వారందరూ ఒకే యుద్దేశముతో అపుడు చర్య జరిపిరనిగాని ఎచటనూ నిర్ణయింపబడియుండలేదు. అందువలన నిందితులందరి మధ్యనూ ఒకే అక్రమోద్దేశమున్నదని కాని, ఆ యుద్దేశముతో వారు వ్యవహరించిరనిగాని, నిర్ణయించుటకు వీలుగాకున్నది.

పై కారణములవలన జడ్జీగారు నిందితుల అప్పీలు అంగీకరించుచూ, అప్పీలు చేసినవారియు, చేయనివారిపైనగూడా విధింపబడినశిక్షలను రద్దుచేసి పునర్విచారణ జరుపవలెను పుత్తగ్వలిచ్చిరి.

ఈ కేసులో గవర్నమెంటు తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ ఆర్. వి. రామారావుగారునూ, నిందితులతరపున శ్రీ అడివి రామారావు, జంధ్యాల లక్ష్మన్న, బుద్ధిరాజు రాజభూషణరావు, శ్రీ ఎస్. కృష్ణాజీ తారంగార్లునూ వాదించిరి.

పశ్చిమ కృష్ణాకాంగ్రెసు లెక్కకాగితముల సోదా

బెజవాడ, సెప్టెంబరు 25:—

పశ్చిమకృష్ణా జిల్లా కాంగ్రెసు కమిటీ తాలూకా (లో గడ సభ్యులపం ప్యల విషయంలో తగాదా గలిగినప్పటు బెజవాడ ఆంధ్రబ్యాంకులో నిలువచేసి తరువాత ఎత్తివేసి కాంగ్రెసు సంఘమువారు తీసుకొనిన) డబ్బు నాల్గువేల పైచిల్లర ఆంధ్రబ్యాంకులో గలదని బెజవాడ సర్కిల్ ఇన్స్పెక్టరుగారు ఆంధ్రబ్యాంకు పర్చిచేసిదానికి సంబంధించిన కాగితములు తీసుకు వెళ్లిరి.

ఈ రోజున మునిసిపల్ హైస్కూలు విద్యార్థులు సమ్మెచేసిరి.

అనకాపల్లె

సెప్టెంబరు 24:—విశాఖపట్నం రివిన్యూ డివిజనల్ ఆఫీసరువారు విచారణ జరిపి శ్రీ కేదారిశెట్టి సుబ్బారావుగారికి ఆరుమాసములు కఠినశిక్ష విధించిరి. వెంటనే బళ్లారి జైలుకు తీసుకొని వెళ్లిరి.

నిషిద్ధ కరపత్రములను పంచుటచే అరెస్టుగావింపబడిన శ్రీపి.ఇ. కాశీవిశ్వనాథన్ గారిని 23 వ తేదీని శృంగవరపుకోట మకాములో శ్రీ విశాఖపట్నం రివిన్యూ డివిజనల్ ఆఫీసరువారు విచారణగావించి ఆరునెలలు కఠిన శిక్ష రు. 250 జరిమాన విధించిరి. జరిమాన చెల్లించనిచో మూడు నెలలు అదనము శిక్ష విధించిరి. శ్రీవిశ్వనాథన్ గారిని నేడు బళ్లారి జైలుకు తీసుకొనిపోవుచున్నారు.

పులివెందుల

కడప, సెప్టెంబరు 24:—

పులివెందుల కడపలమధ్య టెలిగ్రాము తంతి ఆటంకపటుపబడినది.

తెనాలి తాలూకా కాంగ్రెసు ప్రచారకులకు శిక్షలు

తెనాలి, సెప్టెంబరు 24:—

తెనాలి తాలూకాలో వివిధ గ్రామములనుండి బయలుదేరి కాంగ్రెసు ప్రచారము గావించుచు కరణములను మున్సబులను రాజీనామా నివ్వమనుచు, నిషేధకరపత్రములుపంచుచు జాతీయ జెండాలతో బయలుదేరిన ఈక్రిందివారిని తెనాలి పోలీసువారు అరెస్టు గావించి తెనాలి డిప్యూటి కలెక్టరు శ్రీ పి. శివశంకరంపిళ్లెగారివద్ద ఇండియా డిఫెన్సు ఆక్టు 38 సెక్షన్ (5) క్లాజు (ఎ) ప్రకారం కేసును దాఖలుజేసిరి. కలెక్టరుగారు విచారించి ఈ క్రిందివిధముగ కఠినశిక్షలు జరిమానాలు విధించిరి.

శ్రీ అగుతు అంజిరెడ్డి (వల్లభాపురం) గారికి 9 నెలల కఠినశిక్ష, 50 రూ. జరిమానా, చెల్లించనిచో 3 మాసముల అధికశిక్ష, శ్రీ పుయ్యారు వెంకటరామయ్య (రావికంపాడు) గారికి 9 మాసముల కఠినశిక్ష, 50 రూపాయాల జరిమానా, చెల్లించనిచో 3మాసముల అధికశిక్ష, శ్రీ వెలగా కోటేశ్వరరావు (యడ్లపల్లి) గారికి 9 నెలలు కఠినశిక్ష, రూ100ల జరిమానా చెల్లించనిచో 6 నెలలు అధికశిక్ష. శ్రీ ఆలపాటి నాగభూషణం (యడ్లపల్లి) గారికి 9నెలల కఠినశిక్ష 100 ల జరిమానా, చెల్లించనిచో 3మాసముల అధికశిక్ష. శ్రీ అయినంపూడి సుబ్బయ్య (నేలపాడు) గారికి తొమ్మిది మాసముల కఠినశిక్ష 100 ల జరిమానా చెల్లించనిచో 3మాసములఅధికశిక్ష, శ్రీఅయినంపూడి అంజయ్య (మందపూరు)గారికి 9 మాసముల కఠినశిక్ష 100 ల జరిమానా చెల్లించనిచో 3 మాసముల అధికశిక్ష, శ్రీ గడ్డిపాటి వెంకటప్పయ్య (నేలపాడు) గారికి 9 మాసముల కఠినశిక్ష 100 ల జరిమానా చెల్లింపనిచో 3 మాసముల అధికశిక్ష, శ్రీ రూపాకుల రామకృష్ణయ్య (వలివేరు) గారికి 9 మాసముల కఠినశిక్ష 100 ల జరిమానా, చెల్లింపనిచో 3 మాసములు అధికశిక్ష. శ్రీ వాళిరెడ్డి ప్రకాశరావు (అల్లినగరం) గారికి క్రిమినల్ లా యాక్టు 7 సెక్షన్ ప్రకారం 6 మాసముల కఠినశిక్ష 60 రూపాయాల జరిమానా, చెల్లింపనిచో 6 వారముల అధికశిక్ష.

శ్రీ కొత్తా లక్ష్మీనారాయణగారి విడుదల

లోగడ తెనాలితాలూకా పోలీసువారిచే అరెస్టుచేయబడిన శ్రీ కొత్తా లక్ష్మీనారాయణగారిపైని పెట్టిన కేసులో వారిపై నేరము రుజువుకానందున తెనాలి డిప్యూటి కలెక్టరుగారు శ్రీ లక్ష్మీనారాయణగారిని విడుదలగావించిరి.

సభ నిషేధం

మదరాసు, సెప్టెంబర్ 26:—

పెరంబూరు బారకాసునందు నిన్న సాయంకాలము అనేక కార్మిక సంఘముల యాజమాన్యమున జరుపదలచిన నిర్బంధ నిరసన సభను పోలీసువారు జరుగనివ్వలేదు. పోలీసు చట్టం ప్రకారం సభను నిషేధించుచు కమిషనరు ఉత్తరవు చేసిదండోరా వేసెను.

బాంబే లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

1941 డిశంబరు 31 తో అంతమయిన సంవత్సరమునకు బాంబే లైఫ్ అస్యూరెన్సు కంపెనీ రు. 1,11,11,825 లకు 5109 పట్టాలు జారీచేసినది. ఈ సంవత్సరం కంపెనీయొక్క మొత్తము ప్రీమియములాదాయము రు. 40½ లక్షలు. వడ్డీ, డివిడెండు, అద్దెలపై రు. 6 44 లక్షల నికరాదాయము వచ్చినది. 289 మరణముల వలన రు. 6,69,052 లకును, 288 ఎండోమెంటు పట్టాలు గడువు తీరుటచే రు. 4,49,624 లకును క్లెయిములు వచ్చినవి. కంపెనీ పెయిడప్ కాపిటల్ మీద సాలీనా 4% డివిడెండును, 8% బోనసును మొత్తం షేరు 1-కి రు. 3 ల చొప్పున డైరెక్టరులు సిఫారసు చేసియున్నారు.

మానేజిమెంటు ఖర్చు లీ సంవత్సరము రు 10,92,071 లు అయినవి. 1940 వ సం॥ కన్న ఈ ఖర్చు లక్ష పైచిల్లర తగ్గినదని తెలియును. ప్రీమియము ఆదాయము గతసంవత్సరం కన్న లక్షరూపాయలు పెరిగినను ఖర్చు లింత తగ్గుట గమనించదగినది. 1941 సంవత్సరాంతమున కంపెనీ జీవితబీమా నిధి రు. 179 లక్షలున్నది.

1940 కన్న 41 లో కంపెనీ కొత్తవ్యాపారము కొంచెము తగ్గినది. మలయా, బర్మా దేశముల వ్యాపారము నిలచిపోవుటయే ఇందుకు ముఖ్యకారణమని తెలియును.

1940 వ సంవత్సరమున కంపెనీ రెన్యూయలు ఆదాయముపై ఖర్చు 20 71%, 1941 సంవత్సరమున 17.63% జీవితబీమానిధిపై 1940 సంవత్సరమున 4 28%, 1941 సంవత్సరమున 4 05% ను ఆదాయము వచ్చినది. కంపెనీ కొత్త పెట్టుబడులన్నియు వడ్డీ ఎక్కువ రాని గవర్నమెంటు సెక్యూరిటీలలోను, తదితర అప్రూవ్‌డు సెక్యూరిటీలలోను చేయుటచే 1941 లో ఈ ఆదాయము సహజముగా కొంచెము తగినది. భద్రముగను ఎక్కువ వడ్డీ నిచ్చునట్లును పెట్టుబడులు చేయుటకును, ఖర్చులు ఇంకను తగ్గించుటకును డైరెక్టరులు మిక్కిలి కృషి చేయుచున్నట్లు కంపెనీ అధ్యక్షులు తెల్పుచున్నారు.

ఉచితము

ఆర్టుఫోటో ఆల్బం

5 అణాలు పోస్టేజి స్టాంపులు పంపినచో, కలవిందు పోజులలో తీసిన, అందమైన ఫ్రేంచియువతుల, ఆర్టుఫోటోలు పంపబడును. దానితో ఉచితముగా ఒక ఆల్బం కూడా పంపబడును. ఆల్బంలు చాలా కొద్దిగానే వున్నాయి. ఇప్పుడే ఆర్డరివ్వండి. లేకుంటే ఆశాభంగం కలుగుతుంది. 3 (2 85)

LONDON COMMERCIAL CO. P.B. 165 (A.D.M) Lahore (India)

బాంబే లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

బర్మా, ఫెడరేటెడ్ మలయా స్టేట్సు నుంచి తిరిగివచ్చి యిప్పుడు భారత సంస్థానములతో కూడిన దక్షిణయిండియాలో నివాసమేర్పరచుకొన్న మా కంపెనీ పాలసీదారులు, ఏజంట్లు,

వారి పాలసీ

విషయాలలో

మా ఉచిత సహాయమును పొందవచ్చును

డబ్బు మా ఆఫీసులలోగాని, బ్యాంకులలోగాని చెల్లించవచ్చును.

ఏ వివరాలకైన యీ అడ్రసుకు వ్రాసుకోండి:—

మెసర్సు కోచ్‌కార్ బ్రదర్సు, లిమిటెడ్.,

భారత సంస్థానములతో సహా దక్షిణ ఇండియాకు చీఫ్ ఏజంట్లు.

మద్రాసు బ్రాంచి ఆఫీసు :

శేవాపేట, సేలం.

లేదా యీ దిగువ యే ఆఫీసులలో నైననూ సంప్రదింపుడు:—

1. బాంబే లైఫ్ బిల్డింగ్, ఉడిపి.
2. విశ్వేశ్వరపురం చర్కీలు, బెంగుళూరు సిటీ.
3. పుతియూర, కాలికట్,
4. కార్ స్ట్రీట్, మెంగుళూరు,
5. సెంట్రల్ స్టేషన్ రోడ్డు, ట్రివాండ్రం.
6. గిర్‌గాం, బాంబాయి నెం. 4.

మీకు దగ్గరగా నున్న ఆఫీసుకు వ్రాసుకోండి.

యుద్ధోపకరణములు

వాటిఖరీదు

తుపాకిగుండు అణా 1

ఇసుకసంచులు 1 కి అణాలు 2

రివాల్వర్ రు. 50

రైఫిల్ రు. 100

టామీగన్ రు. 850

తుపాకిగుండు మొదలు బాంబు విమానమువరకువుండే యుద్ధోపకరణములలో కొన్ని,—ధరలతోసహా ఇక్కడ కానవగును.

మీరు డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్ల కోసము మదుపుపెట్టే ధనము—ముష్కర దండయాత్ర సాగించే శత్రువునుంచి మిమ్మూ మీ దేశాన్నీ రక్షించడానికి అవసరమయ్యే ఆయుధాలను సమకూరుస్తుంది.

దక్షిణాకు లాభానికి కొనండి

మర్రపిరంగి రు. 1[illegible]

విమానవిధ్వంసక పిరంగి (చిన్నది) రు. 40,000.

బోరు విమానం రు. 1,40,000.

మధ్యతరగతి టాంకు రు. 2,07,000.

బాంబువిమానం రు. 2,70,000.

డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లు

వివరములకు వ్రాయండి. పోస్టేజీతో సంపూర్ణవివరములు

వసంత కుసుమాకరము

రసాయనము ప్రమేహరోగములకుమంచిది తు 1 కి రూ 30.

ఆర్వరసాయనశాల, ముక్త్యాల

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

గర్భ బహిష్టు

నివారణకు, దంపతులకు, మన లేఖనం దా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా అవుతుంది రు. 4-4-0. శాశ్వతముగా 6 మాసములకు రు. 1-4-0. ప్రాణము, కులభయమైన ప్రసవము. 24 గంటలలో పూర్తిప్రభావము. వెల రు. 2-5-0. బాంబ్రాష్టులకు విశేషము. రిజిస్టర్డు మార్కు కరపత్రమును చూచుడు. కాటలు యింగ్లీషులో వ్రాయును.

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaigurl) Branch:70, CORNWALLIS ST, Calcutta.

ప్రఖ్యాతి చెందిన సినిమా తార ఎమ్. వి. రాజమ్మ

ఇట్లు చెప్పుచున్నది:—

"నా దర్శ సౌందర్య రహస్యము. తొ దర్శ సబ్బుల మాత్రమే నా ఉపయోగము. అవి దేహమును చక్కగా శుభ్రపరచి దర్శమును మనుపుచేసి శరీరమును కాంతివంతం చేయును. దర్శ సబ్బుల మృదువుగల నురగ సౌందర్యం అందరిని ముగ్ధులను చేయును." (సం) ఎం. వి. రాజమ్మ

వివరములకు:—

సౌత్ యిండియన్ సోపువర్క్సు, జి. టి. మదరాసు.

మీ గుండెలోగల పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవసరము లేదు. మీ పడక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రతిదినము మీ లివరులో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహింపనియెడల, మీరు తిన్న ఆహారము జీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. దేహమంతయు విషమయమై నీరసము నిస్తత్తువ యేర్పడి ప్రచండము దుర్భరముగా దోచును.

భేదిమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు కదిలినంత మాత్రమున అస్వస్థత లొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు ఉపకరించును. అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నెమ్మదిగా పనిచేయును. అయినను పైత్యరసప్రసారమునకు అద్భుతముగా పనిచేయును. యెట్టెపు ప్యాకేజి మీద కార్టర్సు లిటిల్ లివర్ పిల్స్ (Carter's Little Liver Pills) అను పేరు గదునించి కొనుడు. ఇతర నుండలను దాకవద్దు.

CARTER 37

క్రొత్త జీవితము

అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీ క్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా అనాథ వించిన బాధను మర్చిపోదురు. డయాబెటిక్, 20 వశతాబ్దపుగొప్ప పరిశోధన. అది శుద్ధసిద్ధవైద్యులచే ఫార్ములా చేయబడినది. తారతమ్య గరిమము (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరము లేకుండ చక్కెరను తగ్గించును

అన్నిచోట్లను మంచి కెమిస్టులవద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు: అప్పా అండ్ కో, రెయిన్ ప్లగ్ సేడ్, మద్రాసు.

అనేక విషయములగల ఉచిత క్యాటలాగునకు డయాబెటిసుకు, పోస్టుబాక్సు, నెం. 55, ఢిల్లీకి వ్రాసుకొనుడు.

ఈశ్వర్స్

గనోక్వెల్ — అన్ని సెగలను అర్గంచును. 24 గంటలలో గుణము. పత్యంలేదు.

రత్నపురుష లేహ్యం — నూరుసంవత్సరములనుండి ప్రసిద్ధికెక్కినది. బలము, రక్తము, వీర్యవృద్ధి చేయును.

నకలు మందులు చూచి మోసపోకుడు.

"ఈశ్వర్స్" మరువకుడు. అన్నిషాపులలో దొరకును.

ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.

బొంబాయిలో మళ్లీ అల్లరులు

మిల్లులలో సమ్మె

అహమదాబాదులో బాంబులప్రేలుడువల్ల గాయాలు

బొంబాయి, సెప్టెంబరు 25:— బొంబాయిలో మళ్లీ అల్లరులు ప్రారంభమయినవి. రాత్రి రెండు మూడుగంటల మధ్య ఎవరో దుండగీండ్రు రెండు హోట్లలో 4 గురు పోలీసుబంట్రోతులను కత్తితో పొడిచిరి.

ఒకచోటనున పోలీసు బంట్రోతు ఒక పదానాని పట్టుకొని పోలీసుస్టేషనుకు తీసుకొనిపోవుచుండగా కొందరు పదానాలు పోలీసు బంట్రోతుపైబడి కత్తితో పొడిచి అరెస్టుగావింపబడిన వానిని తీసుకొని పారిపోయిరి. పోలీసుబంట్రోతు అపాయస్థితిలో ఆసుపత్రికి చేర్చబడెను. మరొకచోట విక్టోరియా టర్మినసువద్ద రైలుప్రయాణికుని డబ్బును అపహరించిన దొంగను పట్టుకొన నొక పోలీసుబంట్రోతుయత్నింపగా ముగ్గురు దుండగీండ్రు అతనిని పొడిచిరి. పారిపోవుచుండిన ఆ దొంగలను మరి యిద్దరు పోలీసులు పట్టుకొన ప్రయత్నించినప్పుడు వారు కూడా పొడువబడిరి. గాయపడ్డ పోలీసులు ఆసుపత్రిలో చేర్చబడిరి.

ప్రభుత్వ ధాన్యపుకొట్టు వసూలువైకము రూ 26000 నగదును ఒక ఉద్యోగినుండి దోపిడిచేయుటకు కొందరు ప్రయత్నించిరి. దుంటరులు యీ ఉద్యోగిని ఎవరు లేని చోట అటకాయించి వైకం సంచిని తీసికొని బైసికళ్లమీద పారిపోవుచుండిరి. ఒక పాస్కీవ్యక్తి ఆ బైసికిలు మీద వెళ్లుచుండి, అతి వేగముగా పోవుచుండిన యీ తుంటరుల సైకిళ్లలో నొకదానితో అకస్మాత్తుగా డీకొనెను. అపుడు దొంగ వైకం సంచితో పరా క్రిందపడెను. అతడు వైకంసంచిని వదలినేసి సైకిలుఎక్కి పారిపోయెను. పోలీసులు వ్యాప్తి చేస్తున్నారు.

రెండుమిల్లులలో సమ్మె

బొంబాయినగరము ఉత్తరమున కోట ప్రాంతమునకూడా నేడు అల్లరులు విద్యార్థుల ప్రదర్శనాలు మళ్లీ జరిగెను. విద్యాసంస్థలు చాలా తక్కువసంఖ్య విద్యార్థులతో పనిచేసెను. కొన్ని విద్యాసంస్థలు మూయబడెను. దాదరులో అనేక విద్యార్థుల ఊరేగింపులను లాఠీ పోలీసులు చెదరగొట్టిరి. ఎలిఫిన్‌స్టన్ కాలేజి మూయబడియుండెను. నగరమున రెండు మిల్లుల పనివారు నేడు సమ్మెచేసిరి.

నేటి మధ్యాహ్నం గొవాలియా టాంకు మైదానమున కొందరు విద్యార్థులు పతాకోత్సవం జరుపతలపెట్టిరి. ఆ విద్యార్థులను పోలీసులు అరెస్టుచేసి నంపునుచెదరగొట్టిరి.

అహ్మదాబాదులో స్ఫోటకాలు

అహ్మదాబాదు, సెప్టెంబరు 25:— మొదటి ప్రేలుడు జరిగిన 12 గంటలలోగా యీ వాళ్ళ నగరమున పైపూరు ప్రాంతంలో రెండో ప్రేలుడు జరిగెను. కొందరు గాయపడినట్లు తెలుపబడుచున్నది.

దగ్యాపూరు పడిగంపద్దనేడు మూడో బాంబుప్రేలుడు జరిగెను. ఈ బాంబును ఒకడు చేతనెత్తుకొని పోవుచుండగా అది ప్రేలెను. ఆ వ్యక్తి చనిపోయెను.

మడాల్పూరు పోలీసుస్టేషనువద్ద యీ రాత్రి నాల్గవబాంబు ప్రేలెను. పోలీసుస్టేషనుగోడ కొంత విరిగిపడెను. ఎవరికి గాయాలు కలుగలేదు. ఈ ప్రేలుడు జరిగిన కొద్దినేపట్లో దోషివాదాస్ వీధిలో నొక పెద్ద పటాకి ప్రేలెను. దాని వల్ల ప్రజలలో కొంత కల్లోలము కలిగెను.

సెంటు జేవియరుస్కూలులో పోలీసు కాల్పులు

అహ్మదాబాదు, సెప్టెంబరు 25:— సెంటు జేవియరు హైస్కూలధ్వనమున పతాకోత్సవం జరుప సమావేశమైన విద్యార్థులు పోలీసులపై రాళ్లు రువ్వారనే కారణమున తుపాకులు ప్రేల్చబడెను. 5 గురిని అరెస్టుచేసి తతిమవారిని పోలీసులు చెదరగొట్టిరి.

ప్రభుత్వ బాలికాపాఠశాలలో కూడా యిదే ప్రకారం జాతీయపతాకము ప్రతిష్ఠించుటకు యత్నం జరిగెను. అక్కడ కూడా అనేక విద్యార్థినులను పోలీసులు అరెస్టుచేసిరి. సెంటు జేవియరు స్కూలు విద్యార్థుల ప్రదర్శనం జరిగినపుడు ఒక పోటూబాత్రేపు ప్రేల్చబడెననియు, ఎవరూ గాయపడలేదనియు జిల్లా మేజిస్ట్రేటు తెలిపెను.

మాపాల్ల మెంటరీ కార్యదర్శి అరెస్టు

పూనా, సెప్టెంబరు 23:— మాలీపార్ల మెంటరీ కార్యదర్శి శ్రీ యం. పి. పటేల్ గారు అరెస్టు గావింపబడిరి.

తరుణభారత్ సంపాదకుడు శ్రీ బాబురావు తాకూరుగారుకూడా అరెస్టు గావింపబడినట్లు దెల్గామునుండి సమాచారం తెలిసెను.

శ్రీయుతులు యస్. యం. జోషి, కేశవ గోరే, యస్. పి. లిముయే, యం. లిముయే గార్లు ఒక సెలలోగా పోలీసుల వశంకావలెనని వారిపై నోటీసులు జారీచేయబడెను. ఒక స్త్రీతో సహా 7 మందిని పోలీసులు నేడు దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్టు చేసిరి.

సాంగ్లి విల్లింగ్డన్ కాలేజి విద్యార్థులు చిరువుకిని గతమాసం జరిగిన అల్లరులకుగాను పోలీసులు అరెస్టుచేసిరి. మిరాజ్ స్టేషనులో నొక కాంగ్రెసువర్కరు అరెస్టుచేయబడెను.

హుబ్లీలో అరెస్టులు

హుబ్లీ, సెప్టెంబరు 25:— అమర్కోటు స్టేషను తగులబెట్టినందుకు 8 మందిని పోలీసులు నేడు అరెస్టుచేసిరి. వారిలో యిద్దరు వైద్యోద్యోగి పనివారు కలరు.

తాణా మునిసిపలు సభ్యుల అరెస్టు

బొంబాయి, సెప్టెంబరు 26:— ప్రభుత్వ నిర్బంధ విభాగమును ఆక్షేపిస్తూ తాణా పురపాలకసంఘము గావించిన తీర్మానమునకు అనుకూలముగా ఓటు చేసిన 8 మంది సభ్యులను పోలీసులు నిన్న రాత్రి అరెస్టుచేసిరి.

పంజాబు:

లయాల్పూరులో శిక్షలు

లయాల్పూరు, సెప్టెంబరు 25:— ఊరేగింపులు జరిపినందుకు 4 గురు కాంగ్రెసువాదులకు నగర మేజిస్ట్రేటు చెరి 6 నెలల విడిఖైదు విధించెను.

హెబియస్ కార్పస్ పిటిషను

లాహోరు, సెప్టెంబరు 25:— లాహోరు డెయిలీ ప్రతాప్ పత్రిక యజమాని శ్రీ కే. నరేంద్రగారికరపున లాహోరు హైకోర్టులో దాఖలు చేయబడ్డ హెబియస్ కార్పస్ పిటిషనును న్యా॥ సర్ బక్షీ టేక్‌చంద్‌గారు విచారించి, వాదనలు విన్న తరువాత కేసులో ముఖ్యమగు న్యాయశాస్త్రనిర్ణయము చేయుట అవసరమని తన అభిప్రాయమగుటవల్ల కేసును డివిజను బెంచికి పంపుచున్నట్లు ప్రకటించిరి.

బెంగుళూరులో మిల్లుల మూత

బెంగుళూరు, సెప్టెంబరు 24:— బెంగుళూరు ఉలన్ కాటన్ సిల్కు మిల్లులకు యజమానులు నేటినుండి తిరిగిప్రకటించే వరకుమూసివేశారి. బెంగుళూరు ఉల్లన్ కాటన్ సిల్కుమిల్లులు మహారాజా, మైసూర్వాకిర్పు సైలుమిల్లులవారు సెప్టెంబరు 21 నుండి సమ్మెప్రారంభించిరి. ఈసమ్మె అక్రమమని మైసూరుకార్మికుల రిజిస్ట్రారు ప్రకటించెను.

శంకరరావుదేవుపై సర్ ఉస్మాన్ ఆరోపణలు నిరాధారము లైనవి

బొంబాయి, సెప్టెంబరు 25:— "జపానువారి దండయాత్ర భారతీయులకు ప్రోత్సాహకరముగా నున్నది. జర్మనుల విజయములవల్ల భారతీయులకు సంతోషము కలిగినది; సంతోషము కలుగవలెను." అని కాంగ్రెస్ కార్యనిర్వాహక సభ్యుడగు శ్రీ శంకరరావుదేవుగారు చెప్పినట్లు స్టేట్ కౌన్సిలులో సర్ మహమ్మద్ ఉస్మాన్ గారు ప్రకటించియుండిరి. ఈ ప్రకటనలో నిజ మెంతమాత్రము లేదని, శంకరరావుదేవుగా రుపన్యసించిన సభలో నుండిన శాంతిలాల్ ఎమ్. ఎల్. ఏ, మున్నగు కొందరు చెప్పుచున్నారు. సమష్టిగా వీరు గావించిన ప్రకటనలో ఈ క్రింది విషయములు కలవు:—

మరోలులో జరిగిన కార్మికులసభలోను, మరోలు, ఘటికోపరులలో జరిగిన బహిరంగసభలలోను మే ముంటిమి. శ్రీ శంకరరావుదేవుగా విట్టిగూట లేవియు పల్కియుండలేదు. జపాను దండయాత్ర జర్మను దండయాత్ర జరుగునని సూచించు మాట లేమియు ఆయన చెప్పియుండలేదు. జర్మనుల విజయము తమకు గాని, వర్కింగ్ కమిటీకి గాని సంతోషము కలిగించెనని ఆయన చెప్పలేదు."

సర్ మహమ్మద్ ఉస్మాన్ గారి ఆరోపణలు అసత్యములని తెలుపుచు శ్రీ శాంతిలాల్ షాగారు స్టేటుకౌన్సిలు సభ్యుడగు శ్రీ పి. ఎన్. సప్రూగారి కొక తంతివార్త పంపియున్నాడు.

బీహారులో సాముదాయిక జరిమానాలు

కలకత్తాలో ఇండ్లసోదాలు

పాట్నా, సెప్టెంబరు 25:— ముజఫర్పూరుజిల్లాలో కొన్ని ప్రాంతాలమీద రూ 75 వేల సాముదాయిక జరిమానా విధింపబడినట్లు బీహారుప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

వైబాసా, సెప్టెంబరు 24:— వైబాసా సమీపమున రెండుచోట్ల రైలు గ్రాపు తీగలు లాగగొట్టినట్లు తెలియుచున్నది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కోర్టుగది తగులబెట్టు యత్నం

గయ, సెప్టెంబరు 24:— మూసివ మేజిస్ట్రేటు కోర్టుగది తగులపెట్టుటకు సోమవారం రాత్రి ఒక యత్నం జరిగెను.

బెంగాలు:

కలకత్తాలో యిండ్లసోదాలు

కలకత్తా, సెప్టెంబరు 25:— పోలీసులు నేడు కలకత్తాలో అనేక హోట్లలో సోదాలుజరిపిరి. కొన్ని హోట్లలో ఆక్షేపణీయమైన వాఙ్మయం దొరికినట్లు తెలుస్తున్నది. 4 గురు యీ సందర్భమున అరెస్టు చేయబడిరి.

నగరమునగాని పొరుగూళ్లలోగాని యీ వాళ్ళ ఎట్టిఅల్లరి జరుగలేదు.

భీర్భూములో శిక్షలు

సూరి, సెప్టెంబరు 24:— దేశరక్షణ నిబంధనలక్రింద 32 మందికి పలుమాసముల కఠినశిక్షలు జరిమానాలు స్పెషలు మాజిస్ట్రేటుచే విధింపబడెను.

తపాలాఫీసుకు నిప్పు

బరద్వాన్, సెప్టెంబరు 25:— బరద్వానుకు 16 మైళ్ల సమీపమునగల ఉచహాన్ గ్రామంలో తపాలాఫీసును బుధవారంరాత్రి ఎవరో తగులబెట్టినట్లు సమాచారం తెలిసెను. రికార్డులు స్టాంపులు యితర సామానులకు మంటపెట్టబడెను.

ఊరేగింపులు జరిపిన నేరములు

ఢాకా, సెప్టెంబరు 24:— ఊరేగింపులు జరిపి, కాంగ్రెసు కరపత్రాలు పంచిన నేరములకై 14 యువకులపై కేసులు పెట్టబడియున్నవి.

సంయుక్తరాష్ట్రం:

మీరట్ జిల్లా మేజిస్ట్రేటు ప్రకటన

మీరట్, సెప్టెంబరు 25:— మీరట్ జిల్లామేజిస్ట్రేటు యీ క్రింది ప్రకటన, గావించెను.

నగరమున టెలిఫోను తీగెలుతెగగొట్టుట, పైవేటువిద్యాసంస్థలను పికెటింగుచేయుట, ప్రభుత్వ ప్రతికూలమగు కరపత్రాలు పంచుట మట్టుకే జరుగుచుండెను. విద్యాసంస్థలు కొన్ని తెరువబడినను విద్యార్థులు హాజరు కాని కారణమున అవి మామూలుగా పని చేయలేదు. డి. యస్. ఇంటర్ కాలేజి మళ్లీ సెప్టెంబరు 18 వ తేదీని మూసివేయబడెను. సెప్టెంబరు 9 తేది కొన్ని అంగళ్లవారు హర్తాలు జరిపిరి. గ్రామాలలో పరిస్థితులు చక్కబడుచున్నవి. ప్రభుత్వఆస్తులను నష్టపరచినందుకు 7 గ్రామాలపై సాముదాయిక జరిమానాలు విధింపబడెను.

శాసనోల్లంఘన ఖైదీసంఖ్య డిటెన్యూలతో సహా సెప్టెం 24 తేది నాటికి 591.

పోలీసులు చిన్న ఆయుధ కర్మాగారమును కనుగొనిరి

లక్నో, సెప్టెంబరు 25:— హార్దాయి జిల్లాలో జమునీ అను గ్రామంలో నొక చిన్న ఆయుధ కర్మాగారమునుండుటను పోలీసులు కనుగొనిరని తెలుస్తున్నది. వారా గ్రామంలో నొక యిల్లును సోదాచేసి పిస్తోలు తయారుచేస్తూ ఉండిన వ్యక్తిని అరెస్టుచేసిరి. పిస్తోలు భాగాలు యితర పరికరాలను కూడా పోలీసులు పట్టుకొనిరి.

బెనారెసులో శిక్షలు

బెనారెస్సు, సెప్టెంబరు 25:— తపాలాఫీసు నోపిడి చేసినందుకు 4 గురికి 2½ యేండ్లనుండి 4 యేండ్లవరకు శిక్షలు విధింపబడెను. పైముద్దాయిలలో ముగ్గురు రైల్వేస్టేషను కూడా తగులపెట్టినట్లు గావింపబడిన ఆరోపణలకు కూడా శిక్షింపబడిరి.

ఆక్షేపణీయమైన కరపత్రాలు, ఒక పిస్తోలు నుంచుకొని యున్నందుకు ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టుచేసిరి. ఒక కాంగ్రెసు వర్కరునుకూడా అరెస్టుచేసిరి

కాన్పూరులో అరెస్టులు

కాన్పూరు, సెప్టెంబరు 25:— అంగళ్లు తెరవటానికి నిరాకరించినందుకు 12 మందిని పోలీసులు అరెస్టుచేసిరి.

స్థానిక వార్తలు

రాకపోకలు

మదరాసు, సెప్టెంబరు 26:— సర్ ఎస్. రాధాకృష్ణయ్యగారు నిన్న సాయంత్రం కలకత్తాకు, జి. జి. అరముస్ట్రాంగుగారు ఊటీకి రాత్రిపోయిరి.

శ్రీ బండి శ్రీహరిరావు నాయుడుగారు నిన్న మద్రాసు వచ్చిరి.

మదరాసు తీరాన పొరచేప

లెఫ్. ఆర్. ఎం. పెప్పర్డుగారు, ఎలియటు సముద్రతీరాన స్నానంచేయుచుండగా మొలబంటి నీటిలో ఒక పొరచేప కాలు, చేయి కరచింది. అతడు సహాయానికై అరచుచుకకి ఒడ్డుననున్నవారు ఆతన్ని బయటకు తీసి ఆస్పత్రిలో చేసిరి. కొంతసేపయినాక చనిపోయెను.

ఉద్యోగుల మార్పు

మదరాసు, సెప్టెంబరు 26:— సి. ఎఫ్. వి, విలియమ్సు ఐ. సి. ఎస్ గారు హోమడిపార్టుమెంటు ప్రభుత్వము కార్యదర్శి 1 నెల సెలవొసంగబడిరి. వారిస్థానే పబ్లికువర్కుశాఖ కార్యదర్శి కె. రామునిమీనను ఐ. సి. ఎస్ గారు నియమింపబడిరి డి. డి. వారనుగారు సెలవుమండి రాగానే పబ్లికు వర్కు శాఖ కార్యదర్శిగ నుందురు.

ఇ. ఎన్. రామానుజులునాయుడుగారు విశాఖపట్నం అడిషనలు ట్రెజరీ డిప్టీ కలక్టరుగ నియమించబడిరి.

ఎ. జె. అజరయ్యగారు ప. గోదావరి, కృష్ణజిల్లా రిజిస్ట్రారుగ నియమింపబడిరి. అక్కడున్న టి. అప్పల నరసయ్యగారు పించను గైకొందురు.

కె. ఎస్. కృష్ణస్వామయ్యరుగారు కర్నూలు జిల్లా రిజిస్ట్రారుగనియమింపబడిరి.

శ్రీ ఏ. అనంతనారాయణన్ గారు కడప జిల్లా సెసన్సు జడ్జిగా నియమింపబడిరి.

ఒరిస్సా:

నీలకంఠదాస్ కుమారుని విడుదల, అరెస్టు

కటకం, సెప్టెంబరు 25:— పండిత నీలకంఠదాసు యం. యల్. ఏ. గారి కుమారుడు శ్రీ అశోకదాస్ గారు ఆక్షేపణీయమగు కరపత్రాలు పెట్టుకొనియుండిరని వారిపై తేబడిన కేసులో వారిని మేజిస్ట్రేటునిరపరాధిగా నెంచి వదిలివేసెను వెంటనే పోలీసులాతనిని మళ్లీ అదే నేరమునకు అరెస్టుచేసిరి.

మిస్ ఉత్తర చౌదురీగారు నేడు దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్టుచేయబడిరి.

అసాము:

రాష్ట్రీయ కాంగ్రెసు అసిస్టెంటు కార్యదర్శి అరెస్టు

గౌహతి, సెప్టెంబరు 25:— అసాము రాష్ట్రీ కాంగ్రెసు అసిస్టెంటు కార్యదర్శిని నౌగాంగులో అరెస్టుచేసినట్లు సమాచారం తెలిసెను. ఒక లోకలు బోర్డు సభ్యుడు మరొక కాంగ్రెసు వాది కూడా అరెస్టు అయిరి.

జిల్లా హిందూమహాసభ కార్యదర్శియు లీడరు నగు శ్రీ ప్రతాప్ చంద్ర శర్మగారు అరెస్టుచేయబడినట్లు సమాచారం తెలిసెను.

సిబ్సాగరులో లాఠీఛార్జి

కొన్నిరోజులక్రిందట సిబ్సాగరులో పోలీసులు జనసమూహంమీద ప్రయోగించిన లాఠీదెబ్బలవల్ల కొందరు గాయపడిరి.

సిబ్సాగరు జిల్లాకాంగ్రెసు కార్యదర్శి అరెస్టుచేయబడెను.

కాంగ్రెసువాది ప్రఫుల్ల బారువాగారికి 6 నెలల కఠినశిక్ష విధింపబడెను. ముగ్గురు విద్యార్థినులు 6 గురు వాలంటీర్లు అరెస్టు చేయబడిరి. బాలికలను మాత్రం తరువాత వదిలివేసిరి.

ప్రముఖ కాంగ్రెసువాది అరెస్టు

నెల్లూరు, సెప్టెంబరు 24:— నెల్లూరు ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ కే. సి. భట్టాచార్యగారు అరెస్టుచేయబడిరి.

సువాంగంజ్‌లో 8 కాంగ్రెసువాదులకు 4 నుండి 6 మాసాలవరకు శిక్షలు విధింపబడెను. స్కూలును పికెటింగుచేసినందుకు సువాంగంజ్‌లో 14 కాంగ్రెసువాదులు అరెస్టుచేయబడిరి.

సింధు:

కరాచీలో కళాశాల పికెటింగు

కరాచి, సెప్టెంబరు 25:— కళాశాలల పికెటింగు పరిస్థితిలో నేడు మార్పేమీలేకుండెను. విద్యార్థులు పికెటింగును శాంతంగా జరిపిరి. నాలుగు కళాశాలల ప్రిన్సిపాలులు యిండ్లవద్దకూడా పికెటింగు జరిగెను. వారిని కళాశాలలకు హాజరు కాకుండాచేసిరి.

కాంగ్రెసు కరపత్రాలు పంచినందుకు నిన్న సాయంత్రం ఒకవిద్యార్థి అరెస్టు చేయబడెను.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,

మేనేజింగ్ ఏజంట్లు: మార్టిన్ అండ్ కో, 12, మెయిన్ రోడ్, కలకత్తా.

బెజవాడ ఆఫీసు: లెనెంట్ రోడ్డు. హైదరాబాదు: 1101 సుల్తాన్‌బజారు.

ఆరోగ్యమే మహాభాగ్యము! **బ్లడ్ - విటా**

ఎల్లరకు అమోఘమైన టానిక్

అన్ని ఋతువులలోను దానిని సేవించవచ్చును.

గవర్నమెంటు లేబొరేటరీలలో శాస్త్రీయపరీక్షకు పరిశీలింపబడినది.

అధ్యక్షుడు మధుర్‌బాబుగారి **మెడికల్ రీసెర్చి లేబొరేటరీ** 5-23, సెంట్రల్ అవెన్యూ, కలకత్తా.

వెలలు:— 8 ఔ॥ బుడ్డి రు. 1/8 16 ఔ॥ బుడ్డి రు. 2/12

రూ. 70,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.



ప్రపంచములో 8 వ చిత్రమును అద్భుత పరిశోధనయునగు మా "అమెరికన్ న్యూగోల్డు" న కెట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను వేర్వడసినది. ఎన్నటికి మ్యాయకుండనుండు కెమికల్ బంగారము యిదొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయవీలగును. అది ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్తల బడసినది. మా యీ "అమెరికన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, ఒకజత ఫాన్సీగాజులు, ఒకజత చెవిపోగులు, 2 చేతి ఉంగరములు గల ఒక శాంపిలు పెట్టును, యీ తగ్గింపు తీసివేయకమునుపే వ్రాసుకొనువారికి పంపుదుము.

ఉచితము:—బొమ్మల క్యాటలాగు ఉచితముగా పంపబడును.

NEW GOLD SUPPLY COMPANY, (A.Pt M.) P. B. No. 232, LAHORE. 1 (2-103)

youthful ENERGY



శుక్ర సంజీవని

జీవితంలో సుఖానికి, విజయానికి సాధకమైనది ధాతుపుష్టి: శరీరమునో దార్ఢ్యతకు అనే మూలకందము. నిగ్రహశక్తి లేక అవివేకంతో దురభ్యాసాలకు అలవాటుపడి యొందరు గృహస్థాశ్రమజీవితంలోని ఆనందాన్ని పొందలేక దీనులై వున్నారు? దేహంలోని నరాలు, ప్రత్యుత్పత్తికరయంత్రాలు చెడి దానివల్ల మనోశక్తి, కండరాల శక్తి తగ్గిపోతుంది. జీర్ణకోశము సరిగా పనిచేయదు. దానికి ఫలితంగా ఆమ్లము, అజీర్ణము లేక మలబద్ధకు, మూత్రవ్యాధి, మత్తు, జ్ఞాపకశక్తి తక్కువగుట, తలదిమ్ము, చికాకు, అలసట, నుండెబలహీనత మొదలైనవి యేర్పడుతవి.

ధాతుపుష్టి తగ్గిపోయినప్పుడు శుక్రసంజీవని అమోఘమైన ఆయుర్వేదచికిత్స. అది బౌషధాహారము, త్వరగా గుణమిస్తుంది. అది బౌషధరూపకంగా జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది, నరాలను బలపరుస్తుంది, స్వప్నస్కలనాన్ని ఆపుతుంది. ఆహారరూపకంగా, అది సులభంగా జీర్ణమౌతుంది, (ప్రత్యేకంగా అష్టాంగలవణాలతో) క్రొత్త రక్తం పుట్టిస్తుంది, కండరాన్ని బలపరుస్తుంది, నుండె బలపరుస్తుంది, వేయేల, శరీరాన్ని దృఢపర్చి, ధాతుపుష్టిని చేకూరుస్తుంది. ఆరోగ్యంగా నున్నవారు సంసారసౌఖ్యం కూలంకషంగా అనుభవించటానికి శుక్రసంజీవిని యెక్కువ ఉపకరిస్తుంది.

SUKRA PRODUCES POWER

శుక్రసంజీవన్ వెల రూ. 4/-

అష్టాంగలవణం వెల రూ. -/8/-

అధ్యక్ష - డాక్టర్ జోగేష్‌చంద్రఘోష్, యం. ఏ., ఆయుర్వేదశాస్త్రి, యఫ్. సి. యస్. (లండన్) యం. సి. యస్. (అమెరికా) లోగడ భగల్పూర్ కాలేజీలో రసాయన శాస్త్రోపాధ్యాయుడు.

ఉచితమైన బౌషధనిర్ణయ వివరాలకు వ్రాసుకోండి. కోరిన వారికి క్యాటలాగు పంపుతాము.

సాధనౌషధాలయ-ఢాకా.

పరిశుద్ధమైన అసలు ఆయుర్వేదౌషధములను తయారుచేయువారు. ఇండియాలోను విదేశములలోను అంతట బ్రాంచీలు యేజన్సీలు కలవు. 17-ఏ, బ్రాడ్వే, మద్రాసు: లస్కార్ మహల్, మైసూరు.

ఆంధ్ర, దత్తమండలములు, సైదాన్సు డొమినియనులకు సోల్ యేజంట్లు:— శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీస్టోర్సు, రేపల్లె, (గుంటూరుజిల్లా). ప్రతిచోట యేజంట్లు కావలెను. మరతులకు వ్రాసికొనుడు.

ఈశ్వర్స్

గనోక్వెల్ — అన్ని సెగలను అర్గించును. 24 గంటలలో గుణము. పత్యంలేదు.

రత్నపురుష లేహ్యం — నూరుసంవత్సరములనుండి ప్రసిద్ధికెక్కినది. బలము, రక్తము, వీర్యవృద్ధి చేయును.

నకలు మందులు చూచి మోసపోకుడు.

"ఈశ్వర్స్" మరువకుడు. అన్నిషాపులలో దొరకును.

ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.

Printed & Published by P. Sambha Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.